10.5.1996 శుక్రవారం 12 పేజీలు సంపుటి:68 సంచిక:19 విడిప్రతి రూ.2.00లు Phone: 27354 Regd. No. HNL 18

జమీన్ రైతు

మద్రాసులో నెల్లూరు భోజనం

నెల్లూరు రుచులతో కమ్మని రకరకాల ఆంధ్రా వంటకాలతో పసందైన వెజిటేరియన్ మరియు నాన్‌వెజిటేరియన్ భోజన హోటల్. ఇక పై ప్రతిరోజూ విందు భోజనమే

నిర్మల హోటల్ ఎ.సి.

వెజిటేరియన్ & నాన్ వెజిటేరియన్

146, బ్రాడ్వే, లోనెస్క్వేర్‌పార్క్, మద్రాసు-18. Ph: 560061

స్థాపకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు

జీవప్రదాత: నెల్లూరు శ్రీరామమూర్తి

చంద్రబాబు మొనగాడనిపించాడు!

ముఖ్యమంత్రి శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు పున్నట్టుండి జాతీయ రాజకీయాలలో కీలక పాత్రధారిగా మారిపోయారు. ఢిల్లీ ప్రభుత్వ ఏర్పాటులో తన పాత్ర, ప్రమేయం తప్పనిసరి అనే వాతావరణం సృష్టించు కొన్నారు.

ఎన్టీఆర్‌కు ద్రోహం చేసి అధికారం దురాక్రమించుకున్న వాడిగా జనం దృష్టిలో మలకన ఎదుర్కొంటుండిన చంద్రబాబు ఢిల్లీ ప్రభుత్వ నిర్మాతలలో ఒక్కరిగా ఎదగడం విచిత్రాతి విచిత్ర పరిణామం. ఒక్క సీటైనా గెలుస్తాడా, రెండవ స్థానమైనా నిలబెట్టుకుంటాడా, డిపాజిట్లైనా దక్కుతాయా అన్న సందేహాంతో; టిక్కెట్ ఇస్తామంటే పెద్ద నాయకులు పారిపోయిన పరిస్థితులలో వుండిన చంద్రబాబు తెలుగుదేశం పార్టీ 17 పార్లమెంట్ స్థానాలు గెల్చుకోవడం పరిశీలకులను దిగ్భ్రమం కొల్పింది. వెలువడుతున్న ఫలితాలను చూసి పరిశీలకులనే నమ్మబుద్ధి కాలేదు.

పూర్తి ప్రతికూల వాతావరణాన్ని వెలరోజుల లోపల సానుకూల పరచుకోవడం ద్వారా చంద్రబాబు రాజకీయాలలో తాను మొనగాడ్నని నిరూపించుకున్నాడు సమకాలీన రాజకీయ పోకడలను సమగ్రంగా అర్థం చేసుకొన్న సమర్థుడిగా రుజావు చేసుకున్నాడు.

ఒక పథకం ప్రకారం, పకడ్బందీ వ్యూహం ప్రకారం వ్యవహరించి, కష్టపడి, విజయ శిఖర మధిరోహించాడు చంద్రబాబు. ప్రచారం ప్రారంభమయ్యే



టప్పటికీ ఆయన పార్టీ జనం దృష్టిలో మూడవ స్థానంలో వుండింది.

అంచుపల్లే అభ్యర్థుల ఎంపిక దగ్గర్నుంచి జాగ్రత్త పడ్డారు. గెల్చే అవకాశం వున్న వారిని వెతికి పట్టి బ్రతిమలాడి నిలబెట్టారు. వారికి డబ్బు, ప్రచార సామగ్రి, ఇతర వసరులు పుష్కలంగా సరఫరా చేశారు. అంతంత డబ్బు ఎక్కడ నుంచి వచ్చిందో అర్థమే కాదు. కొన్ని నియోజక వర్గాలలో రెండు, మూడు కోట్లు వ్యయం చేశారు.

ఎమ్మెల్యేల చేత గాడిద చాకిరీ చెయించడంలో చంద్రబాబు చూపిన చాకచక్యం అమోఘమైనది. కొరడా ఝళిపించి మరీ ఎమ్మెల్యేల చేత పరుగులు పెట్టించాడు.

దిన పత్రికలను, కేబుల్ టీవీలను ఆయన వాడుకున్న తీరు ఇతర రాజకీయ నాయకులకు కనువిప్పు కల్గించే విషయం. ఈనాడు దినపత్రిక ఆయనకు ప్రచార కరపత్రం పలె పనిచేసింది. 'ఈ' టీవి ఆయన్ను ఇంద్రుడు, చంద్రుడిగా చూపింది.

వీటన్నింటినీ మించినది పోలీసు, అధికార యంత్రాంగాన్ని వాడుకోవడం. ఎక్కడ రిగ్గింగ్‌కు ఛాన్స్ వుంటే అక్కడల్లా గుద్ది పారేశారు తెలుగు నాయకులు. పోలీసులు వారికి పూర్తిగా సహకరించారు. శేషన్ నియమ నిబంధనలు గాలికి ఎగిరి పోయాయి. తెలంగాణాలో చాలా పోలింగ్ బూత్‌లలో పోలీసులే ఓట్లు గుద్దారు. కాంగ్రెస్ వారులు నిస్సహాయులై పోయారు.

అభ్యర్థుల ఎంపిక నుంచి రిగ్గింగ్

కొరవ 7 పేజీలో

కాంగ్రెస్ తప్పులే సైకిల్ విజయాలు!

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఆశలు, ఆకాంక్షలు కుప్పకూలాయి. 35 సీట్లకు పైగా, అదృష్టం కలిసి వస్తే 40 సీట్లు కూడా గెల్చుకో గలమని కలలు కంటుండిన కాంగ్రెస్ నేతలు పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు చూసి బెంగతిన్నారు. తెలంగాణాలో, ఉత్తరాంధ్రలో, కోస్తా జిల్లాలలో పలుస్థానాలలో విజయం గ్యారంటీ అనుకున్న కాంగ్రెస్ అభ్యర్థులు దారుణంగా ఓడిపోవడమో, లేక చావు తప్పి కన్ను లొట్టబోయినట్లు వందలు, వేల తేడాతో గెలవడమో జరిగింది. కేవలం 22 స్థానాలతో సంతృప్తి పడవలసి వచ్చింది.

ఈ వైఫల్యానికి పూర్తి బాధ్యత కాంగ్రెస్ కేంద్ర నాయకత్వానిదే; రాష్ట్రంలో కాంగ్రెస్ ఒక పార్టీగా వ్యవహరించేందుకు ఆస్కారం ఇవ్వలేదు శ్రీ పి.వి. నరసింహా రావు. ప్రచార బాధ్యతలు ఎవరికీ అప్పచెప్పలేదు. ఏ నాయకుడినీ పిల్చి మాట్లాడలేదు. పిసిసి అధ్యక్షుడు శ్రీ కె. రోశయ్య గాంధీ భవన్ దాటి బయటకు రాలేదు. ప్రచారాన్ని సమన్వయం చేయడంలో కాని, తెలుగుదేశం అసత్య ప్రచారాలు త్రిప్పికొట్టడంలో కాని కనీసపాటి శ్రద్ధ కూడా చూపలేదాయన. ఒక్క సభ పెట్టలేదు; ఒక్క జిల్లాలో పార్టీ అభ్యర్థుల బాగోగులు చూడలేదు. టిక్కెట్లిచ్చేశాం – మీ చావు మీరు చావండని అభ్యర్థుల్ని పి.వి. ఢిల్లీ నుంచి తరిమేస్తే; అభ్యర్థుల తంటాలు చూసి వినోదిస్తుండినారు రోశయ్య.

అంధ్ర నుంచి అందరు కేంద్రమంత్రులు...; ఐదేళ్లపాటు అధికారం అనుభవించారు; కాని ...కలాన్నైనవరికి ఒక్క మంత్రి తన ప్రక్క నియోజక వర్గంలోనూ పార్టీ సంగతి పట్టించుకోలేదు. ఎన్నికల ముందు రాష్ట్రం సంగతి, పార్టీ సంగతి విస్మరించారు; ఎన్నికల సమయంలోనూ తమకు సంబంధం లేనట్లు వ్యవహరించారు. తమ వ్యక్తిగత ఆస్తులు పెంచు కోవడానికి మంత్రిత్వాలు వాడుకోవడం తప్ప, ఎవరికీ ఏ రూపంలోనూ వుపకరించని వ్యక్తులను ఢిల్లీ పీఠంపై కూర్చోబెట్టడం పి.వి. చేసిన తప్పిదం. చాలినన్ని నిధులు, వనరులు లేక పలువురు అభ్యర్థులు ఇరకాటంలో పడిపోయినా వీరు చూస్తూ వూరుకున్నారే తప్ప, సహాయ పడలేదు. రంగయ్య నాయుడు ఈ రాష్ట్రంలో చాలా కాలం ఉన్నతాధికారిగా పనిచేశారు; హోంశాఖ కార్యదర్శిగా వుండినారు; కేంద్రంలో మంచి పదవి; కాని, చంద్రబాబు పోలీసును అడ్డం పెట్టుకొని విశృంఖలంగా రిగ్గింగ్ జరిపించే యత్నం చేస్తున్నాడని తెలిసి కనీసంపాటి ప్రతిఘటన ఇవ్వలేదు.

ఏ జిల్లాలోను వివిధ కాంగ్రెస్ వర్గాలను సమైక్య పరచి, నలుగురిని ఒకచోట కూర్చోబెట్టి మాట్లాడిన పిసిసి నేత లేదు. అభ్యర్థులు తంటాలు పడినచోట తప్ప ఇతర ప్రాంతాలలో కాంగ్రెస్ వారులు అంటీ ముట్టనట్లు వ్యవహరించారు.

ప్రచారం విషయంలోనూ పిసిసి, ఏఐసిసిలు దారుణంగా విఫలమైనాయి. ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీలను విస్మరించి పి.వి. నరసింహారావును ఏకైక కాంగ్రెస్ జాతీయ నాయకుడిగా ప్రొజెక్ట్ చేయడానికి చేసిన ప్రయత్నం వికటించింది. పార్టీ విధానాలు, కార్యక్రమాలు వివరించే కరపత్రాలు, వీడియో ఫిల్ములు, ఆడియో క్యాసెట్లు ఇతర ప్రచార సామగ్రి అభ్యర్థులకు అందనే లేదు. చంద్రబాబు నాయుడు కేబుల్ టీవిలలో జనాన్ని వూదర గొట్టి పారేస్తున్నా – కాంగ్రెస్‌లో కదలిక రాలేదు.

జాతీయ స్థాయి నాయకులను పిలిపించి ఎన్నికల ప్రచార సభలు నిర్వహించలేదు. కనీసం పి.వి. కూడా ముఖ్యాతిక భాగం నియోజక వర్గాలు సందర్శించ లేదు. సెక్యూరిటీ నెపంతో రోజుకు ఒకటి, రెండు సభలలో మాత్రమే మాట్లాడి కాలం గడిపేశారాయన.

ఇటు ఎవ్వరికీ బాధ్యత అప్ప చెప్పకుండా, అటు తామూ పట్టించు కోకుండా రాష్ట్రంలో కాంగ్రెస్‌ను పతనం చేసేశారు ఢిల్లీ నేతలు. విజయభాస్కర రెడ్డి, చెన్నారెడ్డి, జనార్దన రెడ్డి, రాజశేఖర రెడ్డి, వెంగళ రావు వంటి సీనియర్ నాయకులలో ఏ ఒక్కర్నో విశ్వాసంలోకి తీసుకొని, వారిని బాధ్యుల్ని చేసి వుంటే పరిస్థితి ఇంత హీనంగా వుండేది కాదు. కాంగ్రెస్ నేతలు చేసిన తప్పులే సైకిల్ విజయానికి సహకరించాయి. చేజేతులా 15, 16 స్థానాలను కోల్పోయింది కాంగ్రెస్.

నెల్లూరుకు ఐదుగురు ఎమ్పీలు

తిక్కవరపు సుబ్బరామరెడ్డి కొత్త చరిత్ర సృష్టించారు!

విశాఖ పట్నంలో శ్రీ తిక్కవరపు సుబ్బారామరెడ్డి గారు ఎమ్పీగా గెల్చారు. హోరా హోరీ జరిగిన పోరులో విజయనగరం రాజ కుటుంబీకుడు శ్రీ ఆనంద గజపతి రాజును 7 వేల పైచిలుకు ఓట్ల తేడాతో ఓడించారాయన.

ప్రజా జీవితంలో, వ్యాపారాలలో ఓటమి నెరుగని చరిత్ర సుబ్బరామ రెడ్డి గారిది; రాజకీయాలలోనూ ఆయన జీవన యాత్ర విజయంతో ప్రారంభమైంది.

సుబ్బరామరెడ్డి గారు గెల్చింది కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ పైనే అయినప్పటికీ ఆయన గెలుపుకు ప్రధాన కారణం విశాఖ నగరంలో ఆయన పెంచుకున్న వ్యక్తిగత గ్లామర్, రాజకీయాలతో నిమిత్తంలేని సేవా కార్యక్రమాల ద్వారా ప్రజాభిమానం పొంది, ఆ విశ్వాసంతో రాజకీయ పరమపద సోపాన పటంలో పదవీ నిచ్చెన అధిరోహించారు. విశాఖ ఆయన వూరు కాదు; ఆయన పుట్టి పెరిగిన వూరు కాదు; చదువు సంధ్యలక్కడ అభ్యసించలేదు; వైవాహిక బంధుత్వాలు లేవు; కనీసం కులపరంగా కూడా విశాఖలో రెడ్డిజనం లేరు. అయినా ఆయనక్కడ స్థానికుడిగా గుర్తింపు పొంద గలిగారు; స్థానికుల అభిమానం చూరగొన్నారు; స్థానిక



ప్రజలు అత్యంత భక్తి ప్రపత్తులతో ఆరాధించే విజయనగరం రాజ కుటుంబీకుడ్ని ఓడించి ఎమ్పీగా గెలుపొందారు. ఈ నేపథ్యంలో పరికిస్తే సుబ్బరామ రెడ్డి గారి వ్యక్తిగత గ్లామర్ ఎంత పటిష్ఠమైనదో అర్థం చేసుకోవచ్చు.

విశాఖలో ఆయన చేయని సేవా కార్యక్రమం లేదు. ఎన్నో హరిజన వాడలలో దేవాలయాలు కట్టించారు; సిటీలో పెద్ద ఆడిటోరియం నిర్మించారు; కళాపీఠం నెలకొల్పారు; దాహార్తులకు మంచినీళ్లు సరఫరా చేశారు; సినీ నటులతో, ఆధ్యాత్మిక పెద్దలతో పలు సభలు నిర్వహించారు; అడిగిన వారికి లేదనకుండా దానాలు చేశారు. వేలాది మంది నిరుద్యోగ యువకులకు ఉద్యోగాలు కల్పించారు. ఆ సేవా ఫలం ఈనాడు వుపకరించింది.

రాజకీయంగా సుబ్బరామ రెడ్డి గారి ఔన్నత్యానికి, ఉన్నతికి ఇది తొలిమెట్టు అని భావించాలి. ఆయన ఇంకా ఎన్నో ఎత్తులు ఎదగాలని, ఎక్కడ వున్నా నెల్లూరు పేరు ప్రఖ్యాతులు ఇనుమడింప జేయాలని ఆకాంక్షిస్తున్నాము.

* * *

నెల్లూరు జిల్లాకు ఇప్పుడు ఐదుగురు ఎమ్పీలున్నారు. ఒంగోలు

కొరవ 6 పేజీలో

కృతజ్ఞతా భావంతో ప్రణమిల్లుతున్నాను - కృషిలో లోపం రానివ్వనని ప్రమాణం చేస్తున్నాను!



నాపై అచంచల విశ్వాసంతో తమ ప్రతినిధిగా పార్లమెంట్‌కు నన్ను పంపిన చైతన్యవంతులైన నెల్లూరు ప్రజలకు శతకోటి వందనాలు. ఐదేళ్ళ కొకసారి కన్పించే నాయకురాలిని కానని, ఐదేళ్ళూ మీతోపాటు వుండే సేవకురాలినని మరొకసారి సవినయంగా మనవి చేసుకుంటున్నాను. నెల్లూరు నియోజకవర్గ అభివృద్ధికి నా శక్తి వంచనలేకుండా కృషి చేస్తానని, నా విద్యుక్తధర్మ నిర్వహణలో నెల్లూరు ప్రజ సదా గర్వపడేలా ప్రవర్తిస్తానని వినమ్రంగా విన్నవించుకుంటున్నాను.

ఈ ఎన్నికలలో అహర్నిశలు నా గెలుపుకై శ్రమించిన మహానుభావులు ఎందరో! వారందరికీ కృతజ్ఞతా భావంతో ప్రణమిల్లుతున్నాను.

నా గెలుపును తమ గెలుపుగా భావించి అహోరాత్రులు కష్టించిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఎందరెందరో! వారి రుణం తీర్చుకోవడం నా ధర్మంగా భావిస్తున్నాను.

కాంగ్రెస్ పార్టీ ఆశయాలు, కాంగ్రెస్ నేతల ఆదర్శాలు, కాంగ్రెస్ కార్యకర్తల అభిలాషలు, కాంగ్రెస్ సానుభూతి పరుల అభిమతాలు నెరవేర్చడంలో నా శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని; నాకు ఓటు వేసిన ప్రతి ఒక్కరి మేలూ కోరుతూ రానున్న ఐదేళ్లూ కష్టించి పనిచేస్తానని ప్రమాణం చేస్తున్నాను.

పార్లమెంటు సభ్యురాలిగా నా బాధ్యతా నిర్వహణకు ఉద్యుక్తమౌతున్న ఈ సమయంలో సంపూర్ణ హృదయంతో మీరందరూ నన్ను ఆశీర్వదించాలని మనవి.

మీ సేవకురాలు

పనబాక లక్ష్మి

Space Donated by: M/s. Nayagara Paper Products India Ltd., and Konica Bhavan, Nellore

స్వయంకృతాపరాధం

పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బోల్తాకొట్టింది; ఘోర పరాజయం చవిచూసింది; ఉత్తర దక్షిణ భారతాలని తారతమ్యం లేకుండా దేశమంతటా జన తిరస్కారానికి గురైంది. అభ్యర్థులు తమ వ్యక్తిగత బలము, స్వంత సత్తా చూపి గెల్చినచోట తప్ప – ఒక పార్టీగా తన శక్తిని, ఉనికిని నిలబెట్టుకోవడం కాంగ్రెస్‌కు చేతకాలేదు. ఈ సంపారకియం వ్రాసే సమయానికి పూర్తి సమాచారం వెల్లడి కాలేదు; కాని ఫలితాల తీరు చూస్తుంటే మాత్రం కాంగ్రెస్‌కు మెజారిటీ రాకపోవడమే కాదు – అతిపెద్ద పార్టీ అన్న గౌరవం కూడా నిలబడే పరిస్థితి కవ్పడడం లేదు. ఆ ఘనత బిజెపికి లభించేట్లున్నది.

ఎందువల్ల ఈ పరిస్థితి? ఎవరి తప్పిదం ఇది? ఈ ఘోర అవమానానికి బాధ్యత స్వీకరించ వలసిన వారెవరు? ఐదేళ్ళపాటు సుస్థిరంగా, సమగ్రంగా కేంద్ర ప్రభుత్వాన్ని నడప గలిగిన కాంగ్రెస్ నాయకులు ఎందువల్ల తమ పరిపాలనకు ప్రజామోదం సంపాదించ లేక పోయారు? ఎక్కుయంది లోపం? నాయకత్వంలోనా? పార్టి నడిచిన తీరులోనా? ప్రభుత్వ మనుసరించిన విధానాల లోనా?

కర్నుడి చావుకి ఎన్ని కారణాలున్నాయో, కాంగ్రెస్ ఓటమి పరాభవానికి అన్నే కారణాలున్నా యన్పిస్తున్నది.

ప్రధానమైనది అవినీతి. రాష్ట్రంలో గాని, కేంద్రంలో కాని అధికారం చెలాయించిన ఏ కాంగ్రెస్ పెద్దా – అవినీతి ఆరోపణలు ఎదుర్కోకుండా తప్పించు కోలేక పోయారు. పెత్తనం రావడమే తడువు – అందినంత బొక్క బొక్కసాలు నింపుకోవడమే తమ తక్షణ కర్తవ్యం మన్నట్లు ప్రవర్తించారు. హర్షద్ మెహతా స్కాం, చక్కెర కుంభకోణం, పెలిఫోన్ల గోల్మాల్, హవాలా గుటకాయ స్వాహా వంటివన్ని కాంగ్రెస్ పెద్దల అండతో జరిగినవే. ఇవన్ని కాంగ్రెస్ పార్టి పట్ల జనానికి ఎవగింపు కల్గించాయి.

అయోధ్య దురంతం, బొంబాయి మతకల్లోలాలు కాంగ్రెస్ చరిత్రకు తీరని మచ్చ వంటివి. ప్రభుత్వ వేతల అస్పష్ట విధానాల వల్ల, అలక్ష్య వైఖరి వల్ల కోట్లాది ముస్లింల మనసులు గాయపడ్డాయి; వారిని కాంగ్రెస్‌కు దూరం చేశాయి.

పి.వి. నరసింహారావు గారి ఆర్థిక సంస్కరణలు పేద, మధ్య తరగతి జనావళికి చేసిన మేలంటూ ఏది లేదు. విదేశీ పెట్టుబడిదారులు, బహుళ జాతి సంస్థలు, పారిశ్రామిక కుటుంబాలు బాగుపడటం, ఒకటికి వందరెట్లు లాభాలార్జించడం తప్ప సగటు మనిషికి ఆర్థిక సౌఖ్యం కల్గించడంలో సంస్కరణలు పూర్తిగా విఫలమైనాయనే చెప్పాలి.

పేద బడుగు ప్రజలకు, బలహీన వర్గాల వారికి, మధ్య తరగతి కుటుంబీకులకు ఉపకరించే, వారి బ్రతుకులను బాగు చేసే పథకాలు నెటినీ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్ట లేదు. వారిని తమవైపు ఆకట్టుకొనే ప్రయత్నమే చేయలేదు. రైతాంగాన్ని కూడా విస్మరించారు. వ్యవసాయాభివృద్ధికి, రైతన్నల సంక్షేమానికి, గిట్టుబాటు ధరల కల్పనకు కృషి చేయకుండడమే కాదు – ఎరువుల ధరలు పెంచి, రైతుల ఆగ్రహాన్ని చవి చూచారు.

ఇట్లా అన్ని వర్గాల ప్రజలనూ దూరం చేసుకోవడం వల్లనే కాంగ్రెస్ ఈనాడింత ఓటమి పాలైంది. ఉత్తర ప్రదేశ్, బీహార్‌లలో బలహీన వర్గాల ప్రజలు, మైనారిటీలు, వెనుకబడిన తరగతుల వారు కాంగ్రెస్‌కు పూర్తిగా దూరమైపోయారు; అది తమ శ్రేయస్సుకోరే పార్టి కాదనే స్థిర నిర్ణయానికి వచ్చేశారు. కాంగ్రెస్ పట్ల ఆ రాష్ట్రాల ప్రజల వ్యతిరేకత ఎంత తీవ్రంగా వుందంటే – అక్కడొక సాంఘిక విప్లవం జనించడానికి అది దోహద పడింది. అగ్రవర్ణాల వ్యతిరేకతతో రాజ్యాధికారాన్ని దక్కించు కొనేందుకు లల్లూ ప్రసాద్, ములాయం సింగ్ యాదవ్‌లకు అవకాశం కల్పించింది.

దక్షిణ భారత దేశంలో కాంగ్రెస్ ఓటమి పూర్తిగా నాయకత్వ వైఫల్యమే. ఆంధ్ర, తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల కాంగ్రెస్ నేతలను మరుగుజ్జులుగా మార్చి, తన పెత్తనం నిలుపుకొనేందుకు పి.వి. నరసింహారావు గారు నడిపిన రాజకీయం ఈ మూడు రాష్ట్రాల్లో పార్టిని మృత ప్రాయం చేసేసింది. రాష్ట్ర నాయకుల మాట వినివుంటే, తమిళనాడులో ఈ ఎన్నికలలో కాంగ్రెస్ అఖండ విజయం సాధించడమే కాదు – ముప్పయ్యేళ్ల తర్వాత మొదటిసారిగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడే సానుకూల పరిస్థితులుండినా యక్కడ చేజేతులా వాటిని నాశనం చేశారు. ఆంధ్రలో సమర్థవంత మైన నాయకత్వానికి ఎన్నికల ప్రచార బాధ్యతలప్పు చెప్పి వుంటే చంద్రబాబు రిగ్గింగ్ దౌర్జన్యాలను ప్రతిఘటించి మరిన్ని స్థానాలలో విజయం సాధించి పెట్టి వుండేవారు. కనిసపాటి పార్టీ యంత్రాంగం కూడా లేనందు వల్లనే ఆంధ్రలో కాంగ్రెస్ అన్ని స్థానాలు కోల్పోయింది. కర్నాటక పరిస్థితి అంతే! ఈ రోజక్కడ కాంగ్రెస్ పూర్తిగా తుడిచి పెట్టుకొని పోయింది.

ఏ కోణం నుంచి చూసినా ఈనాటి కాంగ్రెస్ పతనానికి కారణం నాయకుల స్వయంకృతాపరాధమే. 1977, 1989 ఎన్నికలలోనూ కాంగ్రెస్ ఇటువంటి ఓటమిని చవిచూచి నప్పటికీ – తిరిగి పునరుజ్జీవనం కల్పించడానికి సమ్మోహన శక్తి కలిగిన మహానేతలు – ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీలు వుండివారు కాని. ఇప్పుడు అటువంటి అవకాశం లేదు. పి.వి. నరసింహారావు గారు తన స్వంత కరీంనగర్ జిల్లాలోనూ – పార్టిని గెల్పించుకొని సామర్థ్యం లేనివారు. శరద్‌పవార్ వంటివారు తమ రాష్ట్రాలలోని కొన్ని ప్రాంతాలకే పరిమితం. ఉత్తర భారతంలో కాంగ్రెస్‌కు ఒక్క రాష్ట్రస్థాయి నాయకుడూ మిగిలి లేదు. ఈ పరిస్థితులలో కాంగ్రెస్ భవిష్యత్ అత్యంత దయనీయంగా వుండ బోతుందన్పిస్తుంది. రేపు అన్నదే కన్పించని గాఢాంధ కారంలో మ్రగ్గి పోబోతున్నదా అన్న భయ సందేహాలు కల్గుతున్నాయి.

కాంగ్రెస్‌కు ఈ గతి పట్టించిన నేతలను జనం ఇప్పుడు శిక్షించారు; రేపు చరిత్ర కూడా వారిని క్షమించదు.

జమీన్‌రైతు

10.05.1946

వెల: 0-1-6 పేజీలు:8

భేష్ సంజీవొట్టి!

వైశ్యరాత వాకాటి సంజీవొట్టిగారు వైశ్య హాస్టలుకు 11 వేల రూపాయల భవనాన్ని, సంవత్సరానికి 4 వేల రూపాయలు పరుమానం వచ్చే ఆస్తిని ధారా యిచ్చినారట. ఇదిగాక వేమలాపెట్టి బావి సత్రం జీర్ణోద్ధరణకు ప్రారంభించుట, మొగళ్ళపల్లి వారి సత్రం జీర్ణోద్ధరణకు నూరు రూపాయలు విరాళమిచ్చుట ప్రశంసింప తగినవి. ఇట్లగాదా సంపాదించినవారు తన ధనాన్ని సద్వినియోగం చేయవలెను. ఈ కృషికి పాత్రులయిన పట్టాభి నుండి రిటరియిన బాబురావు గారు వందల్లు.

సంజీవొట్టిగారు యింకను శ్రీ కస్తూరిదేవి విద్యాలయమునకు గూడ శాశ్వత దానము చేయుచున్నారను వార్త గూడ మచిలీపట్టణ సంతోషదాయక మైనది. సంజీవొట్టి, ధన్యాత్మ రవయ్యా!

గుడ్డల కరువు

పెక్‌స్టయిలాఫీసరు గారి వద్దకు ఒక రైతు వెళ్లి పెద్దకి గుడ్డలివ్వ వలసిందని కోరితే యెగ్గొట్టి అదే గ్రామంలో ఆఫీసరు గారి యిద్దలు, అవులు వూరికే మేసే ఒక వ్యక్తికి మాత్రం గుడ్డలిచ్చాడని కంప్లెయింటు.

ఎంత పెద్దమనిషయినా స్వగ్రామస్థుడుగా వుండే లప్పుడు యిలాంటి ములాయిజాలూ తప్పవు. యిలాటి అపనిందలూ తప్పవు. తగల్నా జరిగిన తర్వాత చివరకతనికి

50 ఏళ్ళ క్రితం ఈ వారం

గూడ గుడ్డలిచ్చాడట లేండి.

అంగర్లు లేకుండానే ఒక మహమ్మదీయ వ్యక్తి వాలుగు రిక్షాలు లైసెన్సులుండి కోటాలు లప్పాయిస్తున్నాడని, మరొక వ్యక్తి కొట్టు తెరవకుండానే కోటాలు సంపాయించి దొంగపేరుతో రిక్షాలు అంగడి జరుపుతున్నారని మా గూఢచారి పర్యవేక్షణం తెలుస్తున్నాడు. ఆ వ్యక్తులు అసిస్టెంటు కమిషనరు జనాబ్ ఖాదిరి

కొరవ 8వ పేజీలో

శేషన్ మరొక ఐదేళ్ళు ఆ పదవిలోనే వుండాలి!

11వ పార్లమెంటు ఎన్నికలను సక్రమంగా పూర్తి చేయించిన ఘనత ఎన్నికల కమిషనర్ శేషనకు దక్కుతుంది. ఎన్నికల్లో ధన, కండ బలం గలవారిదే రాజ్యంగా ఇంతకు మునుపు పలు రాష్ట్రాల్లో కొనసాగేది. ఆ విధానానికి శేషన్ అడ్డుకట్ట వేయగలిగారు. పార్లమెంటు నియోజక వర్గాల్లో అభ్యర్థి తప్పనిసరిగా ఖర్చు పెట్టవలసిన 4.5 లక్షల రూపాయలకన్నా, ఎక్కువ ఖర్చు పెట్టినా ఇంతకు ముందు వలె బహిరంగంగా రబ్బును వెదజల్ల లేకపోయారు. ప్రచారంలో హంగామాలు కనుమరుగయ్యాయి. అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయడం వల్ల రిగ్గింగ్ కూడా కొద్ది చోట్ల మాత్రమేజరిగింది. మరో ఐదేళ్లు కమిషనర్‌గా శేషన్‌ను కొనసాగిస్తే ఎన్నికల వ్యవస్థను ప్రక్షాళన చేసి తీరుతారు.

నెల్లూరు పి. మోహనరావు

అధ్వాన్న స్థితిలో పోస్టల్ బాక్సులు!

నెల్లూరు పట్టణంలో వున్న పోస్టల్ రబ్బాలు ఏళ్ల క్రితం నాటివి. వాటిని ఏ చెట్టుకో, గోడకో తగిలించి అధికారులు చేతులు దులుపు కొంటున్నారు. కొన్ని రబ్బాలకు తాళాలుండవు. మరికొన్ని అధ్వాన్న స్థితిలో వుంటున్నాయి. కొన్ని చోట్ల నాలుగు చిమకులు పడితే రబ్బాల్లోని పుత్తరాలు రోడ్డుపై కాగితం పరచల్లా నిటిలో తేలుతూ పోతుంటాయి. టౌన్

జనవాణి

పెరిగే కొద్ది పోస్టల్ రబ్బాలు పెంచాలి కాని అధికారులు ఆ పని చేయరం లేదు. పలుచోట్ల క్లియరెన్స్ కూడా సరిగాలేదు. జిల్లా పోస్టల్ పుత్రుతాధికారి ఈ విషయాలను సరిదిద్దాల్సిన అవసరం వుంది.

నెల్లూరు పి. శ్యామల

ఉప ఎన్నికలు అవసరం లేదు

ఒక ఎమ్మెల్యే ఎన్నిక పూర్తి కావాలంటే ప్రభుత్వానికి 5 లక్షలు, ఎమ్పీ ఎన్నిక పూర్తి చేయించాలంటే 35 లక్షలు ఖర్చవుతుంది. కాని ఎన్నికైన కొందరు చిటికి మాటికి రాజీనామాలు చేయడంతో ఉప ఎన్నికలు అవసర మవుతున్నాయి. ఇది ఎంత మాత్రం సహించరాని విషయం. ఒక పథ్యురు రనిపోయినా ఎన్నిక జరిపాల్సిన అవసరం లేదు. ఎట్టి పరిస్థితిలోనూ 5 సంవత్సరాలలోగా ఎన్నికలు రాకుండా కట్టుదిట్టమైన చట్టాలు తేవాలి. ఒక వేళ ఏ కారణం చేతనైనా ఐదు సంవత్సరాల పాలనకు ముందు ప్రభుత్వం విఫలమైపోతే ఎన్నికలు జరపకుండడమే మేలు. గవర్నరు – అధికారులు ప్రజా ప్రతినిధుల కన్నా పాలన సక్రమంగానే చేస్తారు. పూర్వం మన రాష్ట్ర గవర్నర్‌గా వున్న త్రివేది అచ్చితమైన వైఖరి వల్ల నాగార్జున సాగర్ ప్రాజెక్టు అనుమతి మంజూరయ్యింది. ఏది ఏమైనా ఐదు సంవత్సరాల లోపు ఎన్నికలు జరిపే పద్ధతికి స్వస్తి చెబితే ప్రజాస్వామ్య వ్యవస్థకు మేలు జరుగుతుందని నమ్మకం.

తుపూరు వెంకురెడ్డి

గూయ్యారువారిపాలెం

కొరవ 10 పేజీలో

తెలుగుదేశంతో మాగుంట కాంగ్రెస్ కలగాపులగం

మునిసిపాలిటీలో ముష్టి యుద్ధం కొద్దిలో తప్పింది!

నెల్లూరు మునిసిపాలిటీలో రాజకీయ కోపతాపాలు కక్షలుగా పరిణించే దుష్ట సాంప్రదాయం ప్రారంభమౌతున్నట్లుంది. మార్కెటింగ్ మంత్రి శ్రీ టి. రమేష్‌రెడ్డి మునిసిపల్ అధికారుల ద్వారా ఎన్నికల నిధి రుందారని ఛైర్మన్ శ్రీ ఆనం వివేకానంద రెడ్డి ఎన్నికల కమిషన్‌కు చేసిన ఫిర్యాదు ఆ ఇద్దరి మధ్య రథసికు, రగడకు దారి తీస్తున్నది. నిన్నటి వరకు ఇంట కపులవలి, అపూర్వ సహోదరుల వలి కలిసి మెలసి తిరిగిన వీరిద్దరూ ఇప్పుడు ఒకరిపై ఒకరు కారాలు మిరియాలు నూరుతున్నారు. ఈ గరం గరం రాజకీయపు వేడి 7 తేది జరిగిన మునిసిపల్ సమావేశంలో ప్రతిఫలించింది.

తమ మంత్రిపై ఫిర్యాదు చేసిన ఛైర్మన్‌ను నిలదీసి, గట్టు పట్టించాలనే వుద్దేశ్యంతో తెలుగుదేశం కౌన్సిలర్లు మంది మార్బలాన్ని మునిసిపలాఫీసుకు తరలించారు. తెలుగు యువత అధ్యక్షుడు రామిరెడ్డి వారికి సర్వ సైన్యాధ్యక్షత నెరపారు. ఆ పోటిడి ఎట్లా పొక్కిందో కాని, ఛైర్మన్ కూడా తన దండును మోహరింప జేశారు. దాడికి ప్రతిదాడి జరిగే ప్రమాదం వుందని పసిగట్టి రామిరెడ్డి తన సైన్యాన్ని ప్రక్కకు తప్పించేయడంతో పిడి గలాటా తప్పింది.

కానీ కౌన్సిలర్లు మాత్రం కౌన్సిల్ హాల్‌లో యుద్ధ ప్రకటన చేశారు. మిత్రపక్షంగా పసిఎం కౌన్సిలర్ల సహకారంతో పాటు, మాగుంట వర్గీయులూ మద్దతు పలకడంతో కౌన్సిల్ హాల్ లోపల ఉద్రిక్తాలు పెరిగిపోయాయి. మంత్రి రమేష్ రెడ్డి ఆ రోజు ఉదయం

నెల్లూరు సంగతులు

శ్రీ పి.వి. ప్రసన్న రెడ్డి ఇంటికి వెళ్లి, ఛైర్మన్‌పై తమ పోరాటంలో చేయూత నందించమని కోరారట. శత్రువుకు శత్రువు తన మిత్రుడన్న సూత్రి ఆధారంగా ప్రసన్న రెడ్డి సరేనన్నట్లున్నారు.

ముందుగా వైస్ ఛైర్మన్ శ్రీ దశరధరామయ్య విరుచుకొని పడ్డారు. సహజంగా సౌమ్యుడైన దశరధరామయ్య మంత్రి మెహర్బాని కోసం అవేశం నటించ వలసి రావడంతో చాలా ఇబ్బంది పడ్డాడు పాపం! కోపంగా ప్రవర్తించినందుకు గుర్తుగా అయన మైకు విరిచి, ఎగిరేశారు. సిపిఎం కౌన్సిలర్లు మాలాల వెంకటేశ్వర్లు, వున్నం బసవయ్య కూడా శ్రీ కొద్ది కేకలు పెట్టారు. తెలుగుదేశం కౌన్సిలర్లు తమ గొంతు విప్పడినంత బిగ్గరగా అరచి, ఆగం చేశారు. ఇంకొక ప్రక్క ఛైర్మన్‌కు అనుకూలంగా రాష్ట్ర సరసింహారావు, కె.వి. రాఘవరెడ్డి, పూటుకూరు లక్ష్మయ్యలు టాప్ పిచ్‌లో అరిచారు.

ఎవరెంత గిపెట్టినా వివేకానంద రెడ్డి సహనం కోల్పోకుండా నవ్వు పులుముకొని ఆ తిట్లు, శాపనార్థాలు తిలకిస్తూ కుర్చుంది పోవడంతో ఉద్రేకాలు పెరగకుండా నిల్చాయి. వివేకా వీటికి సమాధానం చెప్పు – ఎన్నికల గోల్మాల్‌లపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయడానికి ఎవరి పర్మిషనూ అవసరం లేదని; తను గత సెప్టెంబరులో జరిపించిన మునిసిపల్ ఛైర్మన్స్ రాష్ట్ర సదస్సు నిర్వహణకైన ఖర్చుపై విచారణ జరిపించడానికి తాను సిద్ధమేనని ప్రకటించడంతో రభస ముగిసింది.

కొరవ 11 పేజీలో

సణుగుడు

☆ మంత్రిపై ఒరిడిఓ విచారణ నివేదిక – ఇవ్వడానికి ఆమెకు చేతులు వస్తాయా?

పెద్దితప్పులపై ఎలుగెత్తి ఫిర్యాదు చేసినట్లు – మంత్రిపై ఆరోపణలను ఆర్డిఓ చేత విచారణ చేయిస్తున్నారు! పాపం – నెల్లూరు ఆర్డిఓ అసలి పనమ్మాయి; పేచి వచ్చిందేమో రాజకీయ అంబోతుల మధ్య; కాగితం మీద పేచా పెట్టాలంటే పణుకు వచ్చేస్తున్నట్లుంది. సహజమే కదా మరి!

పార్లమెంట్ ఎన్నికల ఖర్చు కోసం మంత్రి శ్రీ టి. రమేష్ రెడ్డికి నెల్లూరు మునిసిపల్ కమిషనరు, ఇతర అధికారులు కలిసి ఐదు లక్షల మురుపు చెల్లించారని ఛైర్మన్ శ్రీ ఆనం వివేకానంద రెడ్డి శేషన్‌కు ఫిర్యాదు చేస్తే – అదెంత వరకు నిజమో విచారించి నివేదిక ఇవ్వమని ఆర్డిఓకు పంపారు.

మురుపులు ఇచ్చారో, లేదో మన్తైతే తెలియదు కాని, ఎన్నికల సమయంలో మునిసిపాలిటీలో జరిగిన గోల్మాల్ పనులు మాత్రం ఆ అనుమానాన్ని రెకెత్రించేలన్లే వున్నాయి. ఎప్పటి నుంచో పెండింగ్‌లో వున్న కాంట్రాక్టర్ల బిల్లులు – 49 లక్షల మేర – పోలింగ్‌కు వారం వ్యవధి వుందనగా చెక్కులు ఇచ్చేశారు కమిషనర్ గారు. జీతాలకే చిల్లిగవ్వలేని మునిసిపాలిటీకి ఒక్కసారి 49 లక్షలకు చెక్కులివ్వి శ్రీ ఎక్కడ నుంచి వచ్చిందంటే – రమేష్ రెడ్డి గారు తమ మార్కెటింగ్ శాఖ నుంచి 14 లక్షలు, ఆర్టిసి పద్దు నుంచి 16 లక్షలు ఇప్పించారట. ఈ రెండు శాఖలూ మునిసిపాలిటీకి బాకీ పడివుండినాయి. అది మారు, నాలుగోర్ల క్రితం బాకీ;

డోలేంద్ర

ఇప్పుడు ఒకేసారి వారిద్దరికీ మునిసిపాలిటీపై ప్రేమ పుట్టుకు రావడానికి, అందులోను పోలింగ్ సమయంలో ఆ మోడా కల్లడానికి మంత్రిగారి అచేలి కారణమని వివేకానంద రెడ్డి అనుమానం. మంత్రికి మాత్రం ఇంత అభిమాన ఎందుకు పొంగుకు వచ్చింది అని ప్రశ్నించుకొంటే – కాంట్రాక్టర్లకు చెక్కుల చెల్లింపు కారణంగా కన్పించిందట; కాంట్రాక్టర్లపై ఎందుకంత ఆప్యాయత

కొరవ 7 పేజీలో

ఉత్తర క్రియలు



కలవకూరు శేషారెడ్డి
(KVR Bros., Nellore)

మా కుటుంబ పెద్దలు, పూజ్యులు

కలవకూరు శేషారెడ్డి గారు

1.5.96న బుధవారం స్వర్గస్తులైనారు

16.5.96 గురువారం

నెల్లూరు పొగతోట డోర్ నెం.16/1019, గల

మా స్వగృహము నందు ఉత్తర క్రియలు జరుగును.

బంధు మిత్రులకు తెలియజేయడమైనది.

కె.వి.ఆర్. సన్స్

మరియు

కుటుంబ సభ్యులు

కాంగ్రెస్ ఐక్యతే లక్ష్మి విజయ సోపానం!

నెల్లూరు పార్లమెంటరీ నియోజక వర్గంలో కాంగ్రెస్ ఘన విజయం సాధించింది. శ్రీమతి పనబాక లక్ష్మి 68,185 ఓట్ల భారీ మెజారిటీతో విజయం సాధించారు. నెల్లూరు ఓటరు కాంగ్రెస్ పట్ల తనకు గల అనురక్తిని ఈ రూపంగా చాటిచెప్పారు.

జిల్లాలో కాంగ్రెస్ వాదుల సమైక్య పోరాట పటిమకు, వారిలో ఐక్యతను సాధించి పెట్టిన శ్రీ నేదురుమల్లి జనార్దన రెడ్డి చాకచక్యానికి గుర్తు ఈ ఎన్నిక. కాంగ్రెస్ పట్ల ఓటర్లలో కన్పించిన కొద్దిపాటి మొగ్గును సద్వినియోగం చేసుకోవడంలో ప్రతి కాంగ్రెస్ వాదీ తన శక్తివంచన లేకుండా కృషి చేయబట్టే ఇంత సగౌరవంగా విజయలక్ష్మి వరించింది.

శ్రీమతి పనబాక లక్ష్మి నామినేషన్ వేసిన రోజే ఆమె గెలుపు గ్యారంటీ అన్న మాట వినవచ్చింది. తుది వరకు ఆ మాటే నిల్చింది. ఒక్క ఆత్మకూరు తప్ప జిల్లాలోని తక్కిన ఆరు అసెంబ్లీ నియోజక వర్గాలలోనూ ఆమెకు చెప్పుకోదగిన ఆధిక్యత లభించింది. మరీ విశేషమైనది – గూడూరు. నల్లపరెడ్లకు తిరుగులేని సామ్రాజ్యంగా వుండిన గూడూరులో వారి కోటలను తుత్తునియలు చేశారు జనార్దన రెడ్డి. 25,552 ఓట్ల అపూర్వమైన ఆధిక్యత సంపాదించారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల పరాభవానికి ప్రతీకారం తీర్చుకున్నట్లయ్యింది. [illegible] ప్రసన్న కుమార రెడ్డి, నల్లపరెడ్డి చంద్రశేఖర్ రెడ్డిద్దరూ కాలికి బలపం కట్టుకొని వూరూరు తిరిగినా ఫలితం కన్పించలేదు. దాపుతప్పి కన్నులొట్టబోయినట్లు సెకండ్ ప్లేస్ మాత్రం సంపాదించారు. లక్ష్మీపార్వతి సింహానికి రెండవస్థానం లభించిన ఏకైక నియోజక వర్గం గూడూరు మాత్రమే! శ్రీనివాసులు రెడ్డి గారి మరణం తర్వాత వారి ప్రతిభ, ప్రతాపాలు రెండూ వెలవెల బోయినట్లున్నాయి. ఏ పదవీ రాలేదనే దుగ్ధతో ఎమ్.సి. పర్మనెంట్‌గా అలకపాన్పుపై ఫెవికాల్‌తో తనను తాను అంటించుకొని వవహరించడం; దొరికిన పదవి మాధుర్యాన్ని గ్రోలడంలో తలమునకలై గ్రామాల వూసే పట్టించుకోకుండా ప్రసన్న కుమార రెడ్డి గారు ఏసి రూముల్లో శయనించడంతో నల్లపరెడ్ల రాజకీయ బలం కృంగి, కృశించి పోయినట్లుంది. రాముడి

నెంతను చేసిన విభీషణుడి వలె జగన్మోహన రెడ్డి జనార్దన రెడ్డితో చెలిమి కట్టడంతో గోటకు బీటలు వారాయి.

ఈ అనూహిత జనాదరణను పటిష్టపరచుకొని, పదిలం చేసుకోవడంలో వేమారెడ్డి వెంకట కృష్ణారెడ్డి, ఎల్లసిరి గోపాల రెడ్డి, నల్లపరెడ్డి జగన్మోహన రెడ్డిల త్రయపు సమర్థత నిరూపితం కావాలి.

గూడూరు తర్వాత అల్లూరు అధిక మెజారిటీ ఇచ్చింది; శ్రీమతి లక్ష్మికి 14,157 ఓట్ల ఆధిక్యత సమకూర్చి పెట్టారు శ్రీ కాటంరెడ్డి విష్ణువర్ధన రెడ్డి. అసెంబ్లీ ఎన్నికల ఓటమితో ఆయన పలుకుబడి అంతరించి పోయిందని; పట్టపు కాపుల ఎడబాటుతో ఆయన బలం క్షీణించిందని వస్తుండిన విమర్శలకు తిరుగులేని సమాధానం చెప్పారు విష్ణు. అల్లూరులో సిపిఎం ఎమ్మెల్యేగా జక్కా వెంకయ్యగారు

తన [illegible] తాను చేసుక పోవటం రామ[illegible]రెడ్డి వ్యక్తిత్వ వైశిష్ట్యం. నిందు [illegible] తొణకదన్న సామెతను రుజువు చేశాడాయన.

కృపల్లిలో సి.వి. శేషారెడ్డి పడిన [illegible] చూడాల్సిందే కాని, చెప్పేది



కాదు. కేవలం 4 వేల ఓట్ల మెజారిటీ మాత్రమే వచ్చినా గత అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చిన 30 వేల లోటును పూర్తి మరీ పైచేయి సాధించిన సంగతి గుర్తు

అస్పత్రి సేవకు పరిమితం కాకుండా వుండివుంటే ఈ కొరత ఏర్పడేది కాదు.

** **

సిపిఎం పార్టీలో ఆత్మ విమర్శ జరుగుతుందో లేదో కాని, ఈ ఓటమికి వారి వైఫల్యమే కారణ మనడం అరోపణ కాదు. గెలవడానికి వారికింత కంటే మంచి అవకాశం ఈ జన్మలో రాదు. 1985 నుంచి, గత పది పన్నెండేళ్ళలో జిల్లాలో సిపిఎం తన అస్తిత్వాన్ని కోల్పోతూ వస్తున్నది. అల్లూరు ట్యాక్టు మొగమాటంతో అధికార పార్టీ కనుసన్నలలో మెలగ వలసి రావడంతో స్వతంత్ర వ్యక్తిత్వాన్ని కోల్పోయారు వారు. స్వంతంగా ఒక ఉద్యమం చేపట్టి జనానికి దగ్గరయ్యే ప్రయత్నమూ చేయలేకున్నారు. భూపోరాటాలు లేవు. కూలి రేట్ల సంఘర్షణ లేదు. అధిక ధరలపై ఆందోళన లేదు, స్థానికంగా కాని, సిద్ధాంత పరంగా కాని ఏ ప్రజా

అదనంగా కోవూరులో వేలు పెట్టి, అక్కడా వర్గాల్ని కల్పుకున్నారు. మునిసిపల్ ఛైర్మన్‌గా వున్నప్పటి కార్యకర్తల బలాన్ని మంత్రిత్వం వచ్చిన తర్వాత నిలుపుకో లేకపోవడమే రమేష్ రెడ్డి వైఫల్యానికి ప్రధాన కారణం. నెల్లూరులో సిపిఎం అభ్యర్థి కాబట్టి సరిపోయింది కాని, తెలుగుదేశం అభ్యర్థి పోటీలో వుండి వుంటే ఏజంట్లుగా వెతుకులాడ వలసి వచ్చేది. పదవితో పదిమంది జనానికి దగ్గర కావలసినవాడు, పదిమంది వందిమాగధులు, ఆషాఢ భూతుల చేతిలో బందీగా చిక్కిపోవడం రమేష్‌రెడ్డి రాజకీయ జీవిత పతనానికి కారణ భూతమౌతున్నది. ఈ లోపానికి

మొత్తం ఓట్లు	11,82,837
పోలైనవి	7,00,857
చెల్లనవి	20,627
పనబాక లక్ష్మి (కాం)	2,69,498
టి.పి. భానురాజా (సిపిఎం)	2,01,313
పి. సునీల్‌కుమార్ (లక్ష్మీపార్వతి)	1,03,947
గడ్డం లక్ష్మీనారాయణ (బిజెపి)	83,585
అత్మాల అబ్రహాం (స్వ)	672
అత్రిన రామయ్య (స్వ)	3,883
అరగల బజాక్ (స్వ)	2,417
ఇండ్లూరి అరవింద బాబు (స్వ)	3,356
ఉండ్రాళ్ళ ప్రసాద్ (స్వ)	1,145
గోడా కృష్ణయ్య (స్వ)	1,648
జడ్డా మోహన్ (స్వ)	*1,006
దమలారి మాలకొండయ్య (స్వ)	323
దుగ్గిరాల రామయ్య (స్వ)	1,277
పానెం ఓబయ్య (స్వ)	1,608
ముత్తుకూరు వెంకటేశ్వర రావు (స్వ)	2,293
లిబూరు నాగభూషణమ్మ (స్వ)	668
వేల్పపల్లి ఆశీర్వాదం (స్వ)	508
వెలిచర్ల వెంకటరావు (స్వ)	1,083

మెజారిటీ: 68,185

సిపిఎంకు గెల్చే అవకాశం ఈ జన్మలో మళ్లీరాదు!

వుండీ – వారి అభ్యర్థి అంత హీనమైన ఓట్లను పొందడం గమనించవలసిన విషయం.

నెల్లూరులో ఆనం వివేకానంద రెడ్డి కూడా తన విమర్శకుల నోరు తెరిపిన పడని రీతిలో ప్రత్యుత్తర మిచ్చారు. ఇక్కడ కాంగ్రెస్ మెజారిటీ 13,764 ఓట్లు. మునిసిపల్

పెట్టుకొంటే ఇది తక్కువ ఆధిక్యతేమీ కాదు. సర్వేపల్లిలో శేషారెడ్డి ఒంటరివారై పోతున్నారు. ఒకప్పుడు బలీయంగా వుండిన గునుపాటి, ఆనం వర్గాలు ఇప్పుడక్కడ నామ మాత్రావశిష్టమై పోయాయి. ఈదగాలిలో వేమారెడ్డి రాజగోపాల రెడ్డి ఒక్కడే ఆనం వారి ఏకైక ప్రతినిధి. గునుపాటికి ఆ మాత్రం

సమస్యపైనా ప్రతి స్పందన లేదు. నాయకులు భూపోరాటాలు మానివేయడంతో క్రింది స్థాయి కార్యకర్తలు భూఆక్రమణలతో కాలం గడుపుతున్నారు. ఆ ధనబలంతో, భుజ బలంతో వారే నాయకులుగా ఎదుగుతున్నారు.

మార్క్స్ సిద్ధాంతాలు

మంత్రులిద్దరూ ముఖ్యమంత్రికి ముఖంచాటేయాల్సిందే!

ఎన్నికలలో కేవలం 43 ఓట్లతో గెల్చి; గెల్చిన సుఖం లేక, చాలినంత కౌన్సిలర్ల సంఖ్యా బలం లేక ఛైర్మన్‌గా యాతన పడుతున్న వివేకానంద రెడ్డి కాంగ్రెస్‌కు ఈపాటి ఆధిక్యత సాధించి పెట్టడం మెచ్చుకోదగిన విషయమే. బిజెపికి 15 వేల ఓట్లు పడడం వల్ల కాంగ్రెస్‌కు నష్టం జరిగింది కానీ లేకుంటే ఇక్కడ మెజారిటీ 20 వేలు దాటి వుండేది.

ప్రాతినిధ్యం కూడా లేదు. ఆయనలోనూ ఆసక్తి లేదు. జె.కె. రెడ్డి మరీ సీజనల్ పొలిటీషియన్ అయిపోయాడు. ఆయన ఎప్పుడు రాజకీయాల పట్ల శ్రద్ధ చూపుతాడో, ఎప్పుడు విరక్తి వ్యక్తం చేస్తాడో వూహించడం కష్టం. పాపం శే. రెడ్డి ఒక్కరే సర్వేపల్లి నంతటినీ నెగ్గుకు రావలసి వస్తున్నది. కష్టమే కదా!

వినని వారు, చదవనివారు; కమ్యూనిజం ఉద్యమ లక్ష్యము, ఆశయము, గమ్యము ఏమిటో తెలియనివారు పార్టీ పెద్దలుగా చలామణి అవుతున్నారు. అందువల్లే జిల్లాలో సిపిఎంకు కమిటెడ్ క్యాడర్ లోపిస్తున్నది. ఈ ఎన్నికలలో ఆ లోపం చాలా స్పష్టంగా కన్పించింది. కనీసం నెల్లూరు టౌన్‌లోనూ ఓటర్లను కలిసి ఓటడగలేని బలహీన స్థితిలో పడిపోబట్టే

నల్లపరెడ్డి ప్రసన్న ఎందుకూ కొరగానివాడై పోయాడు పాపం!

రాపూరులో రామనారాయణ రెడ్డి కూడా పరువు నిల్పుకున్నారు. దాదాపు 10 వేల ఓట్ల ఆధిక్యత తెచ్చి పెట్టాడాయన. అంకయ్య గౌడ్ వీరావేశాలు, ఎల్లసిరి శ్రీనివాసులు రెడ్డి ప్రగల్భాల మధ్య మెల్లగా, నిశ్శబ్దంగా

వచ్చింది కేవలం 1183 ఓట్ల ఆధిక్యతే అయినా కోవూరు రాజకీయ చరిత్రను అవలోకిస్తే దేవకుమార్ రెడ్డికి అభినందనలు అందించవచ్చు. జిల్లాలో సిపిఎంకు అత్యంత బలీయమైన దుర్గం వంటిది – కోవూరు ; నల్లపరెడ్డి ప్రసన్నకుమార రెడ్డి ఇక్కడ ఎమ్మెల్యే; రైతాంగంలో కాంగ్రెస్ పట్ల సదభిప్రాయం లేదు; తెలుగుదేశం పిచ్చి తలకెక్కిన గిరిజనుల సంఖ్య జాస్తి. ఇన్ని అవరోధాలు దాటుకొని ఆ కొద్ది అయినా మెజారిటీ తెచ్చారు; మెచ్చుకుందాం.

ఆత్మకూరు లోటుకు ఆనం సంజీవ రెడ్డి, డాక్టర్ బి. సుందర రామిరెడ్డి గారలలో ఎవరు సమాధానం చెప్తారు? ఇద్దరూ ఒకరిపై ఒకరు చెప్పి, తప్పించు కుంటున్నారు. కాంగ్రెస్‌కు మంచి లీడ్ ఇవ్వవలసిన స్థానం ఇది. కానీ సిపిఎం 171 ఓట్లు ఎక్కువగా తెచ్చుకున్నది. లోపం – కాంగ్రెస్ పరంగా జరిగిన కృషిదే! మనసు పెట్టి పనిచేయలేదంటే – డాక్టర్ గారికి కష్టం కలుగవచ్చు కానీ – అది నిజం. ప్రచార బాధ్యతను కుమారుడికి వదిలేసి, తాను

వారికి పరాజయం; ఎన్నికల యంత్రాంగాన్ని నిర్మించుకోలేని నిస్సహాయ స్థితి వారి వైఫల్యానికి కారణం; నిత్యం ఆ పార్టీ పేరుతో జరిగే అక్రమాలు, వారి నాయకులుగా చలామణయ్యే కొందరి అక్రమార్జనలు చూసి జనం ఈసడించు కోవడమే వారికి చాలినన్ని ఓట్లు పడక పోవడానికి కారణం.

** **

తెలుగుదేశం పక్షంగా మంత్రులిద్దరికీ పరాభవం ఎదురైంది. గూడూరు మంత్రి శ్రీ బల్లి దుర్గాప్రసాద్ రాత్రీ పగలు లేకుండా కాలికి బలపం కట్టుకొని తిరిగినా – అవమానకరమైన తీరులో మూడవ స్థానంలోకి విసిరి వేయబడ్డారు. కాంగ్రెస్‌కు వచ్చిన ఓట్లలో సగం కూడా పడలేదాయనకు. నల్లపరెడ్ల ఓట్ల చీలిక వల్లనే తనకు పరాభవమని చెప్పి తప్పించు కోవలసిందే.

అయితే మార్కెటింగ్ మంత్రి శ్రీ టి. రమేష్ రెడ్డికి ఆ అవకాశం లేదు. నెల్లూరు టౌన్‌లో కాంగ్రెస్‌వాదులూ వూహించని మెజారిటీ వచ్చిందంటే ఆ నింద ఆయనపైనే పడుతుంది. దీనికి

చంద్రబాబు దగ్గర ఏమి సమాధానం చెప్తాడో వేచి చూడాలి.

చంద్రబాబు దగ్గర సమాధానం చెప్పగల్గిన స్థితిలో మంత్రులిద్దరే కాదు – ఎమ్మెల్యేలూ లేరు. ఒక్క లక్ష్మయ్య నాయుడికే ఆ అవకాశం దొరికింది. స్వల్పమే అయినా – మెజారిటీ అనేది చూపించ గలరాయన. నిజానికి లక్ష్మయ్య నాయుడి పట్ల ఆ నియోజక వర్గంలో వుండే వ్యతిరేకతకు ఆయన పైచేయి సాధించడం విచిత్రమైన విషయం. బిజెపి ఓట్ల చీలిక, కాంగ్రెస్ వాదుల నిర్లిప్తత ఆయన పరువు దక్కించాయి. సర్వేపల్లి చంద్రమోహన రెడ్డి, రాపూరు ఎల్లసిరి

కొరవ 11 పేజీలో

అసెంబ్లీ నియోజక వర్గాల వారీగా ఓట్ల వివరం

నెల్లూరు పార్లమెంటరీ నియోజక వర్గంలో ప్రధాన పార్టీలకు అసెంబ్లీ నియోజక వర్గాల వారీగా వచ్చిన ఓట్ల వివరం ఇదీ --

అసెంబ్లీ నియోజక వర్గం	పనబాకలక్ష్మి (కాంగ్రె.)	టి.పి. భానురాజా (సిపిఎం)	జి. లక్ష్మీ నారాయణ (బి.జె.పి.)	పి. సునీల్ కుమార్ (ఎన్టీఆర్ టిడిపి లక్ష్మీపార్వతి)	మెజార్టీ
అల్లూరు	39669	25512	9208	- 6904	14157
కోవూరు	27524	26341	12355	21763	1183
ఆత్మకూరు	33765	33936	14254	7875	171 CPM
రాపూరు	40480	30867	9972	14097	9613
నెల్లూరు	43573	29809	15099	14792	13764
సర్వేపల్లి	37650	33579	15176	7790	4071
గూడూరు	46818	21266	7520	30724	25552
మొత్తం	269498	201313	83585	103947	68185

[illegible]

ఎండలు

ఎండలు మండి పోతూనే వున్నాయి. తగ్గే సూచనలు కన్పడడం లేదు. ఈవారంలో ఎండల వివరమిదీ-

3 తేది: 107.6 ఫా.హి.; 4 తేది 109.4; 5 తేది 99.3; 6తేది 103.2, 7 తేది 109.9; 8 తేది 112.4; 9 తేది 109.6; 10తేది 109.2 ఫా.హి. డిగ్రీలు.

"అందుబాటులో వుంటాను"

నెల్లూరు ఎమ్మెల్యేగా గెల్చిన తాను ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో వుంటానని, ప్రజా సమస్యలు తన సమస్యలుగా తీసుకొని పనిచేస్తానని మతి పనబాక లక్ష్మి వాగ్దానం చేశారు. 9 తేది సాయంత్రం ఎ.సి. సెంటర్‌లో అనం వివేకానంద రెడ్డి జరిపిన విజయోత్సవ సభలో ఈ వాగ్దానం చేశారామె. చిట్టగుంటలో లోక్ ఎద్దు, నెల్లూరు బైపాస్ రోడ్డు, టెలిఫోన్ ఎక్స్ఛేంజీ తదితరాలను సాధిస్తానన్నారు.

వివేకానంద రెడ్డి తోపాటు దేవకుమార్ రెడ్డి, కె.వి. సుబ్బారెడ్డి, రామనారాయణ రెడ్డి, సి.వి. శేషా రెడ్డి, సంజీవ రెడ్డి, కె.వి. రాఘవ రెడ్డి, విజయ కుమార్ నాయుడు, హరిబాబు యాదవ్, మొహియుద్దీన్ తదితరులంతా ఆమెను అభినందించారు.

మరో బస్సు దగ్ధం

ఈ రోజు (10 తేది) ఉదయం 7 గంటల ప్రాంతంలో చెముడుగుంట - నవాబు పేట టౌన్ బస్సును జనం తగల బెట్టేశారు. ఆర్ అండ్ బి ఆఫీసులో వాచ్‌మెన్‌గా పనిచేసే సుబ్బరాయుడు అనే వ్యక్తిని ఈ బస్సు గుద్దింది; కె.వి.ఆర్. పెట్రోలు బంకు ఎదురుగా జరిగింది దుర్ఘటన. అది చూసి జనం బస్సు నిలిపేసి, తగల బెట్టారు; అర్చను వచ్చిన ఫైరింజన్‌ను కదలనివ్వ లేదు. బస్ పూర్తిగా తగలబడి పోయింది.

ఈ వారంలో ఇది రెండవ ప్రమాదం - రెండవ బస్ దహనం.

రంగడి భూములు - మళ్లీ దురాక్రమణ?

నవాబు పేటలో వున్న కోట్ల విలువ చేసే రంగడి భూములను దురాక్రమించ దానికి కామిశెట్టి వెంకన్న అనబడే భూబకాసురుడు చేసిన ప్రయత్నాన్ని పోలీసులు నిలిపి వేశారు. తాటాకులు తీసుకొని గుడిశెలు వేయడానికి వచ్చిన జనాన్ని చావబాది తరిమేశారు. ఈ ప్రబుద్ధుడు మాత్రం తప్పించు కొన్నాడట. దేముడి సొత్తును కాపాడిన ఆ టూ టౌన్ సబిన్స్‌పెక్టర్ ఎవరో కాని, రంగడి మెప్పు ఆయనకు ఏదో ఒక రూపంలో అందు తుంది.

అయితే మరొక ముఠా ఒకటి ఇప్పుడు ఈ భూములపై కన్నేసి వుందట. వారి భరతం పట్టడమూ పోలీసు కర్తవ్యం.

సుడిగాలి నష్టం 3 కోట్లు

గత వారంలో సంభవించిన సుడిగాలికి జిల్లాలో దాదాపు 3 కోట్ల నష్టం సంభవించి వుంటుందని అధికారులు అంచనా వేశారు. నిమ్మ, మామిడి, తమలపాకు తోటలు ఎక్కువగా నష్టపోయాయి.

జనార్దనరెడ్డి చాణక్యం ముందు చంద్రబాబు పనసాగలేదు!

అనుకొన్నట్లే తిరుపతి పార్లమెంట్ సభ్యుడిగా శ్రీ ఎన్. సుబ్రహ్మణ్యం విజయం సాధించారు. 52,305 ఓట్ల తేడాతో గెలుపొందారు.

సుబ్రహ్మణ్యం గెలుపు పట్ల ఏ రోజూ ఎవరికి ఎటువంటి సందేహ మూ లేదు. నియోజక వర్గమంతటా కాంగ్రెస్ సానుకూల వాతావరణం వెల్లివిరుస్తుండింది. అందులోనూ ఈ ఎన్నిక బాధ్యత శ్రీ నేదురుమల్లి జనార్దన రెడ్డి స్వయంగా స్వీకరించడంతో కాంగ్రెస్‌లో [illegible] ఐక్యత వ్యక్తమైంది. తిరుపతి రాజకీయాలలో అందరు కాంగ్రెస్‌వాదులు అంత సమైక్యంగా పనిచేయడం ఇదే ప్రథమం. ఒక్క డాక్టర్ చింతామోహన్ చివరి క్షణాలలో పొరపాటు పనిచేసి వెల్లవడ్డాడు కాని, తక్కిన వారందరూ తమ తమ వ్యక్తిగత ఇష్టా ఇష్టాలు ప్రక్కన బెట్టి కాంగ్రెస్ విజయానికి శక్తివంచన లేకుండా కృషి చేశారు.

తిరుపతి టౌన్ కాంగ్రెస్‌కు అపూర్వమైన మెజారిటీ సంతరించి పెట్టింది. 20,863 ఓట్ల ఆధిక్యత వచ్చిందిక్కడ. మబ్బురామి రెడ్డి అనారోగ్యాన్ని కూడా లెక్క చేయకుండా పడిన కష్టం ఫలించింది. తర్వాత స్థానం పుత్తూరుది; ముద్దుకృష్ణమ నాయుడు స్వంత నియోజక వర్గమైనప్పటికీ ఇక్కడ ఆయన సింహం మూడవ స్థానంలోకి జారుకున్నది. కాంగ్రెస్‌కు 15 వేల 603 ఓట్ల మెజారిటీ వచ్చింది. చెంగారెడ్డి ఘనత క్రింద పరిగణించాలీ ఆధిక్యతను.

శ్రీకాళహస్తిలో గోపాలకృష్ణా రెడ్డి బిగి ంగ్ వ్యూహం ముందు కాంగ్రెస్ నిర్వీర్యమై పోయిందని ముందుగానే చెప్పాము. అదే జరిగింది. 9311 ఓట్లు మైనస్ అయ్యాయక్కడ. వదలవాడ కృష్ణమూర్తి గారు ఇల్లు, వళ్లు మర్చిపోయి పనిచేశారు. కాని ఫలితం దక్క లేదు. ఆయన మాత్రమేమి చేస్తారు? తెలుగుదేశం దౌర్జన్యాలను ప్రతిఘటించే కార్యకర్తల బలం అక్కడ కాంగ్రెస్‌కు ఏర్పడ లేదు. అసెంబ్లీ ఎన్నికల నాటికైనా ఆ లోపాన్ని సరిదిద్దుకోకుంటే ప్రమాదమే!

వెంకటగిరిలో జనార్దన రెడ్డి



అనుచరులు తమ సత్తా చూపించారు. శాసన సభ ఓటమికి రాజాపై ప్రతీకారం తీర్చుకున్నారు. సూళ్లూరుపేటలోనూ పనబ పెంచలయ్య కృషి ఫలించింది. ఈ రెండు నియోజక వర్గాలలోనూ పదేసి వేల ఆధిక్యత వచ్చింది కాంగ్రెస్‌కు.

తిరుపతిని చంద్రబాబు నాయుడు చాలా ప్రతిష్ఠాత్మకంగా తీసుకొన్నారు. తన స్వంత జిల్లా కావడం; తిరుమల దేవాలయం కారణంగా దేశవ్యాప్త గుర్తింపు వుండడంతో ఇక్కడ ఎట్లయినా గెలవాలని తాపత్రయ పడ్డారాయన. కాని, జనార్దన రెడ్డి చాణక్యం ముందు ఆయన పనసాగలేదు.

* * *

సుబ్రహ్మణ్యం గారికిది దేముడిచ్చిన వరం వంటి సదవకాశం. తొలి ప్రయత్నంలోనే పార్లమెంటులో కూర్చునే భాగ్యం గల్గింది. ఏ కొందరికో కాని అటువంటి అదృష్టం వరించదు. బంగారు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడం సుబ్రహ్మణ్యం బాధ్యత. తిరుమల దేముడి దర్శనం ఫలితంగా ఢిల్లీలో పెద్ద పెద్ద మంత్రులు, అధికారులు, దౌత్యాధికారులు, పారిశ్రామికులతో పరిచయాలేర్పడే వీలుంటుంది. వాటన్నిటినీ సక్రమంగా వాడుకొంటే తన వ్యక్తిగత ఉన్నతికి, నియోజకవర్గ అభ్యున్నతికి ఎంతో సహకారం లభిస్తుంది. రాజకీయ కుందుదుకు తనానికి పాల్పడకుండా, ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకో గలరని ఆశిద్దాం. ఆయనకు మా అభినందనలు.

ఓట్ల వివరం.

ఎన్. సుబ్రహ్మణ్యం (కాం) 3,44,707; డాక్టర్ రాజశ్రీ (తె.దే.) 2,92,402; మురుగయ్య (ల.పా.) 79,903; పట్టాభి (బిజెపి) 13,315

మెజారిటి : 52,305

తిక్కవరపు

మొదటి పేజీ కొరవ

నెల్లూరు, తిరుపతిలలో గెల్చిన ముగ్గురూ నెల్లూరీయులే; నాలుగవ వారు సుబ్బరామిరెడ్డి గారు; ఐదవ వ్యక్తి శ్రీ సి. కోదండ రామయ్య. కర్ణాటక రాష్ట్రంలోని చిత్రదుర్గ నియోజక వర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన శ్రీ కోదండ రామయ్య కూడా నెల్లూరీయుడే. కోటపల్లి గూడూరు ప్రక్కన నక్కావానిపాలెం గ్రామస్తులు. వి.ఆర్. కళాశాల ఇంటర్మీడియట్, కావలి జవహర్ భారతిలో డిగ్రీ చదివారు. ఆ తర్వాత ఐ.పి.ఎస్.లో ఉత్తీర్ణులై కర్ణాటక క్యాడర్ అధికారిగా బెంగుళూరులోనే స్థిరపడ్డారు.

నామినేషన్ వేసే నాటికి ఆయన డిజిపి క్యాడర్‌లో వుండినారు. ముక్కుసూటి తనం, నీతి నిజాయితీలకు పెట్టింది పేరుగా సర్వీసంతా ప్రతిభావంతంగా గడిపారాయన. బెంగుళూరులోనే ఎస్‌పిగా, డిజిపిగా, ఐజిగా, సిటీ పోలీస్ కమీషనర్‌గా పని చేశారు. ఉద్యోగంలో వున్నప్పుడే ప్రపంచమంతా తిరిగారు. పలు దేశాలు చూశారు. బీహార్ ముఖ్యమంత్రి శ్రీ లల్లూ ప్రసాద్ యాదవ్‌తో ఆయనకు వ్యక్తిగత పరిచయం వుండింది. ఆయన బలవంతంపైనే రిటైర్మెంట్ సమయంలో ఉద్యోగానికి రాజీనామా చేసి, జనతాదళ్ అభ్యర్థిగా చిత్రదుర్గ నుంచి పోటీ చేసి మంచి మెజారిటీతో గెల్చారు.

నెల్లూరు సర్జన్‌లలో ప్రముఖుడు డాక్టర్ పిట్టి ప్రసాదుకు శ్రీ కోదండ రామయ్య బావ. ఆ సంబంధంతో ఆయన నెల్లూరుతో నిత్య సంబంధాలు నెరపేవారు. ఆయన వయస్సు 56 సంవత్సరాలు.

పరాయి రాష్ట్రంలో, పరాయి భాషా ప్రాంతంలో జనాభిమానం చూరగొని పదవీ యోగం సిద్ధింప జేసుకున్న శ్రీ కోదండ రామయ్యకు మా అభినందనలు.

1992 STARTED WITH CENT PERCENT RESULTS WITH DISTRICT FIRST IN TENTH CLASS

1993 ECHOED WITH CENT PERCENT FIRST CLASSES

1994 TOPPED WITH CENT PERCENT RESULTS AND *"SHARMILA"* SECURED EIGHTH RANK IN THE STATE

1995 ALL DISTINCTIONS SECURING 85% OF MARKS

1996 TO PUT OUR HEART AND SOUL TO EXCEL THE PREVIOUS RECORD

MODERN SCHOOL

SARASWATHI NAGAR -- NELLORE 524 002

PHONE: 27788



Our endeavour is to be Best Year After Year

Admissions Commenced

Seats Limited

Office Hours: 9.00 AM To 11.00 AM

సానుభూతి పవనాలే ప్రాణం నిల్పాయి!

ఒంగోలు పార్లమెంటరీ స్థానంలో శ్రీమతి మాగుంట పార్వతమ్మ అఖండ విజయం సాధించారు. అంచు మించు 50 వేల ఓట్ల ఆధిక్యతతో గెలుపొందారు.

జిల్లాలోని తిరుపతి, నెల్లూరు లోకసభ స్థానాలకు జరిగిన ఎన్నిక ఒక ఎత్తు; ఒంగోలులో జరిగిన ఎన్నిక ఒక ఎత్తు. అత్యంతం ఉత్కంఠ భరితంగా, ఉద్రేక పూరితంగా, ఉద్రిక్త వాతావరణంలో జరిగింది ఎన్నిక. పార్వతమ్మగారు నామినేషన్ వేసే నాటికి, పోలింగ్ జరిగిన నాటికి పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. పోటీకి ఎవరైనా సిద్ధపడతారా? పేరుకు పోటీకి పెట్టినా జనం వారిని పట్టించు కొంటారా? అన్న ప్రశ్నలతో మొదలైన ప్రచారం, పోలింగ్ సమయానికి నువ్వా-నేనా అనే పోవలసిన తీరులోకి మారిపోయింది.

సుబ్బరామరెడ్డి గారి మరణపు సానుభూతే పార్వతమ్మ గారి రాజకీయ జీవితానికి ప్రాణం పోసింది. సానుభూతి పవనాలే లేకుంటే ఆమె గెలుపు అసాధ్య మయ్యేదన్నది ఫలితాల పోకడ చూస్తే! నెలరోజుల పాటు మాగుంట కుటుంబీకులకు చెమటలు పట్టించేశారు ఒంగోలు ఓటర్లు. రాజకీయాలలో ఓనమాలు తెలియని తిరుపతి, నెల్లూరు కాంగ్రెస్ అభ్యర్థులు సునాయసంగా గెలుపు గల్గడం; ఐదేళ్ళుగా నియోజక వర్గంలోని ప్రతి గ్రామంలో ... చాకిరీ చేసి, కోట్లు ఖర్చుపెట్టి, మంచి నీళ్లు పోసి, కాలేజీలు స్థాపించి, అడిగిన వారికి లేదనకుండా విరాళాలు క్రుమ్మరించి, గుడులు గోపురాలు కట్టించి, కేంద్రం నుంచి కోట్లాది నిధులు తరలించుకు వచ్చి జనంతో కలిసి బ్రతికిన వ్యక్తియు మాగుంట సుబ్బరామరెడ్డి గారి పత్ని గెలుపు కోసం అంత ప్రయాస పడవలసి రావడం నిజంగా విచిత్రమైన విషయం. పైగా తిరుపతి, నెల్లూరుల కంటే ఆమె మెజారిటీ తగ్గిపోయింది.

ఒంగోలు, కావలి అసెంబ్లీ నియోజక వర్గాలు మాత్రమే పార్వతమ్మ విజయానికి సహకరించాయి. ఒంగోలులో 25 వేల ఓట్ల భారీ ఆధిక్యత లభించిందామెకు. అనూహ్యమైన మెజారిటీ ఇది. కావలిలో యానాది రెడ్డి గారు 14 వేల ఆధిక్యత సాధించి పెట్టారు. కావలి నియోజక వర్గ పరిధిలో ఎన్నికల రాజకీయాలు నడపడంలో తనకు సాటి ఎవ్వరూ లేరని నిరూపించు కున్నారాయన. పంట, పాకనాటి రెడ్ల వ్యత్యాసం వచ్చి కాంగ్రెస్ ఓట్లు చీలిపోయే పరిస్థితులలో; కొండప నాయుడు సైకిలకు ఓట్లు వేయిస్తే కాంగ్రెస్ బలం క్షీణించే ప్రమాదంలో కూడా చాకచక్యంగా పార్వతమ్మను గట్టెక్కించాడు యానాది రెడ్డి.

కందుకూరు, కొండపిలలో మాత్రం కాంగ్రెస్ ఆశించిన మెజారిటీ రాలేదు. అక్కడ 7 వేలు, ఇక్కడ 3 వేలు మాత్రమే వచ్చాయి సహజంగా కాంగ్రెస్‌కు బలీయమైన ఈ రెండు నియోజకవర్గాలలో ఓట్లెందుకు తగ్గాయో అర్థం కాని విషయం.

అనుకొన్నట్లే ఉదయగిరి దెబ్బ తీసింది. అంత ప్రయత్నం చేసినా 12 వేల ఓట్ల మైనస్ అయ్యాయక్కడ. అనుకోకుండా సంతనూతలపాడు, కనిగిరిలలో మెజారిటీ వచ్చింది. ఉదయగిరి లోపాన్ని అవి రెండూ పూడ్చాయి.

తెలుగుదేశం రాజమోహన రెడ్డి చావుబ్రతుకుల సమస్యగా పోరాడినా, ఓటమి ... చూశాడు. సుబ్బరామ రెడ్డి గారి మరణపు సానుభూతి పవనాల



ముందు ఆయన ఎన్నికల యంత్రాంగం నిర్వీర్యమై పోయింది. పదిమందికి తాళిబొట్లు తీసిచ్చిన తనకు దేముడు తాలి లేకుండా చేశాడని; ఎందరికో పసుపు కుంకుమలు పంచి పెట్టిన తనకు ఆ భాగ్యం లేకుండా చేశాడని పార్వతమ్మ గారు దయనీయంగా చేసిన ఉపన్యాసాలు; సుబ్బరామ రెడ్డి గారి అంతిమ యాత్ర ఫోటోలతో జరిపిన ప్రచారం మహిళలను కరిగించి వేశాయి. వారు పార్టీల కతీతంగా ఓటు వేయడంతో రాజమోహన రెడ్డి పథకాలు ఫలించలేదు.

వారికి అత్యంత బలీయమైన ఉదయగిరిలోనూ అనుకున్నంత మెజారిటీ తెచ్చుకోలేక పోయారు. 20 వేలకు తగ్గని ఆధిక్యతను ఆశించా రక్కడ. ఎమ్మెల్యే విజయ రామిరెడ్డి తుదికంటా పోరాడారు. కానీ మహిళల ఓట్లు వారి అంచనాలను తారుమారు చేశాయి.

కనిగిరి, సంతనూతల పాడు లలోనూ తెలుగుదేశం ఆధిక్యత సాధించ లేకపోవడం; కావలిలో కొండప నాయుడ్ని మంచి చేసుకోలేక పోవడం; ఒంగోలులో టౌన్ ఓటర్లు కాంగ్రెస్‌ను వరించడంతో సైకిల్ ప్రయాణం ముందుకు సాగలేదు.

అయితే పార్వతమ్మ గారికి అంత పోటీ ఇవ్వగల్గడం రాజమోహన రెడ్డి ఘనత క్రిందే లెక్క. సుబ్బరామ రెడ్డి గారి హత్య కేసులో తనకు పాత్ర వుందనే అభాండం పైన పడినా, ఎటికి ఎదురీదిన ఆయన, జనంలో ఆ మాత్రం ఆదరణ సాధించడం గొప్ప విషయమే కదా?

పార్వతమ్మ గారికి ఎమ్పీ పదవి పెద్ద బాధ్యత! సుబ్బరామి రెడ్డి గారి దాతృత్వాన్ని, వదాన్యతను చవి చూచిన ఒంగోలు ప్రజలను అదే రీతిలో సంతృప్తి పరచవలసి వస్తుందామెకు. కుటుంబ పరంగా అంత వుంది గాబట్టి ఆ కృషిలో ఆమె సఫలీకృతులు కాగలరనే ఆశిద్దాం!

ఆమె రాజకీయాలకు కొత్త అయినా, రాజకీయాలు ఆమెకు కొత్త కాదు. ఎందరో మంత్రులు, ముఖ్య మంత్రులకు ఆతిథ్యం ఇచ్చిన గృహిణి ఆమె. ఢిల్లీలోనూ ఆమెకు పరిచయాలెక్కువ. అందువల్ల ఎమ్పీగా రాణించడం ఆమెకు పెద్ద కష్టం కాకపోవచ్చు. హిందీ, ఇంగ్లీషులలో భాషా పరిజ్ఞానం కల్గినవారు గాబట్టి చొరవగా దూసుకు వెళ్లగలరు. పార్లమెంట్ సభ్యురాలిగా శ్రీమతి పార్వతమ్మ గారు తమ భర్తను మరపించే రీతిలో ప్రజాదరణ పొందగలరని ఆశిద్దాం!

ఆమెకు మా అభినందనలు.

ఒంగోలు పార్లమెంటరీ నియోజకవర్గ ఓట్ల లెక్కింపు వివరాలు

అసెంబ్లీ నియోజక వర్గం	పార్వతమ్మ కాంగ్రెస్	రాజమోహన్‌రెడ్డి తెలుగుదేశం	మెజారిటీ
ఒంగోలు	70183	45728	24455
సంతనూతలపాడు	60972	52120	8852
కందుకూరు	56796	49724	7072
కొండపి	52452	48929	3523
కనిగిరి	48766	45591	3175
కావలి	56035	41856	14179
ఉదయగిరి	35504	47444	11940
మొత్తం	380708	331392	49316

సణుగుడు

నాలుగవ పేజీ కొరవ

పార్టేందని ప్రశ్నించుకొంటే – వారిచ్చే 10 శాతం మామూలు జ్ఞాపకానికి వచ్చిందట; అంత పచ్చిగా మామూలు దండే ధైర్యం కమీషనర్‌కు ఎట్లా వచ్చిందని ప్రశ్నించు కొంటే – మంత్రి గారి ఎన్నికల ఖర్చు గుర్తు కొచ్చిందట. ఏడుగురు రాజకుమారులు చేపల వేట కథ మాదిరి అటునడిచి, ఇటు నడిచి, ఆఖరకు మంత్రిపై ఆరోపణల బండ పడింది. వివేకా నందరెడ్డి ఫిర్యాదు చేసింది కమీషనర్ పైన; విచారణలో పేరు వచ్చింది రమేష్ రెడ్డి గారిది! ప్రారబ్ధం అంటే అదే కదా?

అయితే మార్కెటింగ్, ఆర్‌టిసిల పద్దుల నుంచి నిధుల డైవర్షన్; చెక్కుల చెల్లింపు అధికారికంగా రుజువై పోయాయి. ఇవి రెండూ నిజం కాబట్టి ముడుపుల ఆరోపణ అనుమానించ దగిందేనని ఆర్‌డిఓ గారు విచారణలో తెల్చారట. కానీ ఆ మాట వ్రాసి క్రింద సంతకం పెట్టడానికి ఆమెకు సాహసం చాల్తున్నట్లు లేదు. మంత్రిపై ఫిర్యాదులు ఖరారు చేసేందుకు ఆమెకే కాదు, ఏ అధికారికైతే మాత్రం చేతులిట్లా ఎన్నికల తర్వాత చంద్రబాబు ప్రభుత్వం మరీ బలపడిపోయింది. ఆ ప్రభుత్వంలో వుద్యోగం చేస్తూ, ఆ ప్రభు... ...తపైన నివేదిక వ్రాయుమని అడిగి... ...ని కోరడం అన్యాయం. ఆమె కెందుకు చేతులిట్లా ఆడుతాయి చెప్పండి?

అదీగాక రభస ఈ కంతటికీ కారకులైన మునిసిపల్ కమీషనర్ మరొక నెలలో రిటైర్ కానున్నారట. నెలలో ఇంటికి వెళ్లేప్పుడు ఇంత పెద్ద తప్పు ఎందుకు చేశాడో ఆయన? తన ఇల్లు చక్కబెట్టు కోవడానికి తంటాలు పడివుంటే అర్థం చేసుకోవచ్చు; రాజకీయ రొంపిలో తెలిసీ ఇరుక్కోవడం మూర్ఖత్వం కదా? ఈ ముడుపులతో తనకు సంబంధమే లేదని, తాను పైసా తాకలేదని రమేష్ రెడ్డి వాదన. తప్పు చేయనప్పుడు ఆ ధైర్యంతో సమస్య నెదుర్కోవడం వుచితం కాని, యుద్ధం చేయ చూడడం మరింత రభస సృష్టించు కోవడమే కదా?

తిరుపతి పార్లమెంటరీ నియోజక వర్గ ఓట్ల లెక్కింపు వివరాలు

అసెంబ్లీ నియోజక వర్గం	సుబ్రహ్మణ్యం కాంగ్రెస్	డా. రాజశ్రీ దేశం	మురుగయ్య దేశం (ఎల్.పి.)	పట్టాభి బిజెపి	మెజారిటీ
తిరుపతి	66618	45753	9510	2798	20863
పుత్తూరు	41996	26393	24031	1192	15603
సూళ్లూరుపేట	46556	36236	11888	2063	10520
వెంకటగిరి	49041	38938	10630	1730	10103
శ్రీకాళహస్తి	43342	52653	6795	2122	9311
నగరి	55807	49121	8071	1661	5686
సత్యవేడు	41349	43308	9178	1744	1959
మొత్తం	344707	292402	79903	13315	52305

చంద్రబాబు

మొదటి పేజీ కొరవ

వరకు పథకం, ప్రణాళికలు రచించి, అత్యంత మెళుకువగా అమలు చేయబట్టే చంద్రబాబు రాష్ట్ర రాజకీయాలలో మొనగాడని పించుకున్నాడు.

అదే సమయంలో లక్ష్మీపార్వతికి జరిగిన పరాజయ పరాభవం అత్యంత హేయమైనది. ఒక్క స్థానంలోనూ ఆమె అభ్యర్థులు గెలవలేదు; దాదాపు అన్ని స్థానాలలోనూ మూడవ స్థానంలోకి నెట్టివేయ బడ్డారు. ఆమె పార్టీ ఉనికి, ఆమె అస్థిత్వమే సందేహంలో పడిపోయిందిప్పుడు. రాజకీయాలలో ఒక్క రోజైనా నిలవగలదా అన్న అనుమానం కల్గుతుంది. ఆమెను నమ్ముకొన్న ఎమ్మెల్యేలందరూ అనాథలై పోయారు. ఆమె పార్టీ అంతరించిపోయే ప్రమాదం ఏర్పడింది.

చేజేతులా చేసుకున్న రాజకీయ ఆత్మహత్య ఇది. తన సభలకు వచ్చే జనాన్ని చూసి మురిసిపోయి, విజయం తనదేననే గర్వంతో, అహంభావంతో వ్యవహరించడమే ఆమె పతనానికి కారణమైంది. అభ్యర్థుల ఎంపిక దగ్గర్నుంచి ప్రచారం వరకు నియంతృత్వ పోకడలతో వ్యవహరించి అభాసు పాలైనారామె.

రాష్ట్ర రాజకీయాలలో ఇక రెండు తెలుగు దేశం పార్టీలు నిలువవు; చంద్రబాబు ఒక్కడే మిగల్తాడు. లక్ష్మీపార్వతి తెరమరుగై పోతారు.

రవి స్వీట్స్ కూల్‌డ్రింక్స్

RAVI SWEETS

నీలిమ టవర్స్, ఏ.సి. సెంటర్, నెల్లూరు

నెల్లూరు పట్టణం నడిబొడ్డున స్వచ్ఛమైన నోరూరించే నేతి మిఠాయిలను మీ ...ందించుచున్నాము.

బందర్ లడ్డు, హల్వా, పూతరేకులు, బెంగాలీ స్వీట్స్, నేతి మైసూరు పాక్, కాజా వెరైటీస్, బాసంది ...

భవదీయులు : పి. శ్రీహరి

శ్రీ డి. రామానాయుడు, సురేష్ ప్రొడక్షన్స్, హైదరాబాదు

శ్రీ ఎం. నర్సింహారావు, ప్రొడ్యూసర్, రాశీ మూవీస్, మద్రాస్

వారి అభినందనలతో

చిన్నపిల్లలకూ అర్థమయ్యే పురాణ పద్య కవిత్వం

ధ్రువచరిత్ర

కవిత్వం ప్రాచీనత్వం పరిధులు, పరదాలు దాటి ఆధునిక వివాయస పథంలో ప్రస్థానం చెస్తున్న ఈ కాలంలో కూడా పద్యకావ్యాలు రాయడం, మనోహర శైలి విన్యాసాలలో, సుమధుర, సురభిళ, మంజుల పదజాలలతో, శబ్దాలంకారాలతో – ఎంత చక్కని శైలి? మనెంత చక్కటి కవిత్వం? అని ఆధునికులు కూడా తన్మయత్వం చెందే విధంగా పద్యకావ్యాలు ఉండటం, ప్రాచీన

> **గ్రంథ సమీక్షణ**
> ధ్రువచరిత్ర
> రచయిత
> **రామిరెడ్డి నారాయణ రెడ్డి**
> సమీక్షకుడు
> **పాయసం సుబ్రహ్మణ్యం**
> ప్రతులకు
> 27/1-748, బాలాజీ నగర్
> నెల్లూరు
> **వెల రూ. 18/-**

కవిత్వంలో కూడా ఇంత అద్భుతమైన సొగసులున్నాయా అని అనిపించడం నిజంగా ప్రాచీన కవిత్వం విశిష్టతకు నిదర్శనం. అధ్యాపకుడుగా పదవీ విరమణ చేసి, జీవితపు చివరి అధ్యాయంలో సైతం కవిత్వంతో చెట్టాపట్టాలేసుకు పయనిస్తున్న శ్రీ రామిరెడ్డి నారాయణ రెడ్డి ధ్రువ చరిత్ర అను పద్య కావ్యాన్ని దాదాపు 287 పద్యాలతో రాశారు.

పోతన భాగవతంలో క్లుప్తంగా రాసిన, ధ్రువచరిత్ర అంశాన్ని తీసుకొని ధ్రువుడి యితివృత్తాన్ని బాల్యం నుంచి రాజ్యపాలన, వానప్రస్థం వరకూ అలతి, యలతి పదాల పద్యాలతో హృద్యంగా రచించారు నారాయణ రెడ్డి.

దైవస్తుతి, స్వయంభువ మనువు జననం, రాజ్యపాలన వంటి శీర్షికలతో కావ్యం ప్రారంభ మవుతుంది.

సీ. మిట్టమధ్యాహ్నంబు
మందిరంబుల సొచ్చి
నగలు దోచెడువారు నాడలేరు
ఇంటను బయటను వెంటాడి
యూరక
కాల్చి చంపెడువారు కానరాడు
నడివీధి వడయాడు నారీజనంబుల
మానభంగాలు లేవెలేవు
వచనమాలంజన నరికి ముక్కలు
కులమత కలహాల గొడవ లేదు

ఉత్తాన పాదుని పాలన, సురుచి, సునీతి వృత్తాంతం ధ్రువుని బాల్యం, అవమానం, తపస్సు, సింహాసన ప్రాప్తి, సురుచికొడుకు అడవిలో అపాతి కావడం, ఉత్కలుని పట్టాభిషేకం, ధ్రువుని వానప్రస్థం – నక్షత్ర మండలంలో స్థానం – మొదలైన అంశాలతో ఉత్కంఠ భరితంగా పాఠకుల మెప్పు పొంది, మంచి కావ్యాన్ని చదివామనే తృప్తిని మిగులుస్తాడు రచయిత.

ఉత్తాన పాదుని రాజ్యపాలనా కాలాన్ని వర్ణిస్తూ నేటి ఘోరాలు చెప్పలేవి అప్పుడు లేవని నేటి సమాజ దుస్థితిని చెప్పి పొడుస్తారు రచయిత.

కావ్యంలోని సంవాద రీతి సులభ శైలిలో వుండి చిన్న పిల్లలకు సైతం అర్థమయ్యేలా వుంది.

సంచాంగం

కర్తరి

తే11ది. కర్తరి ప్రారంభము.
తే12ఆది హనుమజ్జయంతి

మే తిథులు

శాఖ బహుళ

తే 11	శని నవమి	రా.గ.	10.51 వ
తే 12	ఆది దశమి	రా.గ.	8.15 వ
తే 13	సోమ ఏకాదశి	రా.గ.	6.33 వ
తే 14	మంగళ ద్వాదశి	సా.గ.	5.18 వ
తే 15	బుధ త్రయోదశి	సా.గ.	4.26 వ
తే 16	గురు చతుర్దశి	సా.గ.	4.05 వ
తే 17	శుక్ర అమావాస్య	సా.గ.	4.11 వ

స్వయంపాకుల శ్రీనివాసులు, ఎం.ఎ.

జమీన్‌రైతు
సంవత్సర చందా రూ. 100/-
అర్ధ సం చందా రూ. 50/-
విడి ప్రతి రూ. 2/-

సరిక్రొత్త రుచులలో
తయారు చేయబడుచున్న
విజయ తీపి వక్కపొడి
స్పెషల్ వక్కపొడి
రుచి చూడండి! మళ్లీ మళ్లీ
అదే కావాలంటారు.
విజయ వక్కపొడి
ట్రంకురోడ్డు, నెల్లూరు.
ఫోన్: 23372

50 ఏళ్ల క్రితం

3వ పేజీ కొరకు

సాహెబ్ గారి బంధువర్గం కావడం వల్ల ఎక్సైజ్ ఆఫీసరు, తెలిసి కూడా గుక్కిరి మిక్కిరి మనకుండా కోటాలు వేస్తున్నారని గూడ వర్తమానం. ఇంతటిదైనా ఆఫీసరులు సరుదుకుంటారా? లేక మమ్మలనే బయటబెట్టమంటారా?

అధికారులకొకమాట. ఇది ప్రజాప్రభుత్వం. జాగ్రత వహించకపోతే చేతులు కాలిన తర్వాత లాభం లేదు. కాబట్టి అధికార్లందరు యికనైనా గమనిస్తే మంచిది.

స్థల నాగస్వర కచ్చేరి

ప్రకటనలో 'వాదస్వరము' అని మార్చారు. అది 'నాగస్వరము' లేక 'నాగస్వర' మేకాని నాద స్వరము కాదు. ద్విపదనల చరిత్రలో చూడండి. "కంచుకొమ్ములు, బూరగలు, 'నాగసరము' లంచిత, పటహ, కాహళములు సరుమ. స్థల నాగస్వర కచ్చేరి 4 తేది జరిగింది. స్థలు డోలు, నాగస్వరము వాయించారన్న దానికంటె చెప్ప దగిందేమీ నాకు కనిపించలేదు.



మాటలతో ఆట - 3



అడ్డం

1. త్రిమూర్తులలో మధ్యముడు (2)
2. బాంధ (3)
4. భరతుడి తల్లి (4)
7. భూమి (2)
8. తాతకు వాయన (3)
10. ఎదిరించడం (4)
12. చాలాకోపం (2)
13. కంతో మొదలై రంతో అంతమయ్యే ఆహ్వానం (3)
15. నక్షత్రం (2)
17. మూడింటిలో తల మాయం (2)
18. విల్లంబులు ... వినవారు (4)
20. ఇబ్బంది (3)
21. అక్షరాలు దిద్దేది (3)
22. చాలా ఎక్కువ (3)
23. ఇంద్రుడి సతి (2)
24. రికమెండేషన్ (4)
27. తొలకరిలో వాన (4)
29. శిరస్సు (2)
30. తెలుగులో గ్లాసు (2)
31. పిలుపు (3)
32. అపకారం (2)
33. పెళ్ళి విడిపోయింది (3)
34. కిటుకు (3)
35. పరిమళం (2)
36. కొంచెం ఆటుదిరైంది (2)
37. అన్నీ తెలిసి తెలియనట్లు మాట్లాడే మహిళ (4)
39. చేదు మిగిల్చే చెట్టు (2)
41. బియ్యం కడిగిన నీళ్లు (3)
43. ఆఖరు (2)
45. గుంట చేయడానికి చేసేపని (3)
46. కుతో మొదలై రంతో ముగిసే గుహ (3)
47. వాయకుల వృత్తి (4)

నిలువు

1. శత్రువు (3)
2. దాలితపలి స్ఫురించే మహిళ (2)
3. సాగరం (3)
4. నూరు పద్యాలు (3)
5. ఒకలోహం (3)
6. సిగ్గు (2)
7. శైవ (2)
9. పకపకలు వంటి లోటుపాట్లు (5)
11. లెక్కలు తరుబడ్డాయి (3)
12. ఇటువంటి వరాలు సంప్రాప్తిస్తాయంటుంటారు (2)
14. వర్ష (2)
15. రజ్జు (2)
16. ఎప్పుడూ (3)
17. గదిలో రెండు గోడలు కలిసేచోటు (2)
18. ... విచ్చుకున్న (4)
19. దంపతులు చేసేది, చివర 'ం' మాయం (3)
20. చీకటి, ఒక పేరు (3)
21. పచ్చికలో వత్తు అదృశ్యం (3)
23. మిడత (3)
25. సుదుల కన్నుకలవారు (5)
26. కర్తవ్యం (4)
27. ప్రశ్నకు తోవ (3)
28. తిరిగివచ్చి శిరాసనం వేసారు (3)
31. మంచి రుచి (3)
34. గోడుగుకు అడుగున వుండేది (3)
35. ఆరాటం (4)
36. రైలు ఎక్కడానికి ఇది కావాలి (3)
38. తిను – నాటు భాషలో (3)
40. స్వర్గంలో (3)
42. కొండల మధ్య ఏర్పడే గది (2)
44. దప్పిక కలవడం (2)

ఈ వారం సమాధానాలు మాకు చేరవలసిన ఆఖరు తేది మే 20

మాటలతో ఆట - 1 సమాధానాలు

నిలువు:– 1. శ్రీరంగపట్నం, 2. మరలు, 3. పారాసిటా, 4. గరిమ, 5. అలకాని, 6. విని, 7. కంకణం, 9. పాత, 13. ప్రేక, 15. చింతామణి, 16. యుజమాని, 17. పోతన, 21. కామక, 22. కిలకిల, 24. క్కని, 25. అధికం, 26. తృటించు, 28. ముదము, 30. రక్త, 34. కంసుడు, 36. కలువ, 38. కపటం, 39. పరిమళం, 42. లలాలు, 44. యామిని, 45. కాలిక, 46. కపాలం, 48. వని, 49. లత; **అడ్డం:**– 1. శ్రీరామ, 3. సాగరం, 5. అలవికం, 8. రహదారి, 10. పాట, 11. నిక, 12. గప్పాలు, 14. సీమచింతకాయ, 17. పోరా, 18. నిజము, 19. రాత, 20. రమణి, 23. నక్క, 25. అనిత్యము, 27. వాలము, 29. చెర, 31. విధి, 32. టెంక, 33. కంఠకం, 35. త్రిక, 37. కంకము, 40. ముసురు, 41. లుక, 43. రిక, 44. యూవ, 45. కాలంకలా, 47. మరన, 49. లేమి, 50. దరి, 51. పాలు, 52. తవిని, 53. కమలం

ఈ పదాల పజిల్‌కు పాఠకుల నుంచి మంచి ప్రతిస్పందన వచ్చింది. ఈ తొలి పజిల్‌లో మా పొరపాటు వలన ముద్రారాక్షసాలు దొర్లినా, ఎంతో మంది వాటిని సవరించి మరీ సమాధానాలు పంపారు. వీరిలో ఆల్ కరెక్టుగా వ్రాసిన ఇద్దరు పాఠకులను లాటరీ ద్వారా ఎంపిక చేయడం జరిగింది. వారికి రూ.50/-లు చొప్పున బహుమానం పంపుతున్నాము.

విజేతలు:- (1) రాయసం దామోదర రావు, రవిసూర్య కాలనీ, నెల్లూరు - 524 004.
(2) కోట అనుపమ, 48, ఎస్.బి.ఐ. కాలనీ, నెల్లూరు - 524 004

పజిల్ పూర్తిచేసి పంపిన ఇతర పాఠకులు వీరు.. ఎస్. కోటయ్య, నెల్లూరు; వాస్తు అంబటి దేవి, నెల్లూరు; వాస్తు రామచంద్ర, నెల్లూరు; ఎస్. రామచంద్రా రెడ్డి, గూడూరు; ఎం.వి. రావు, కావలి; పి. జనార్ధన రెడ్డి, మద్రాసు; వి. సులోచన, నెల్లూరు; గంపా భారతమ్మ, కావలి; ఎస్.ఆర్. సుబ్బారావు, సూళ్లూరుపేట.



'శ్రీ కృష్ణార్జున విజయం"లో దగ్గుపాటి రాజా, కె.ఆర్. విజయ, బాలకృష్ణ

నా పేరెందుకు మార్చుకోవాలి?

... కస్తూరి ఎదురు ప్రశ్న!

కస్తూరి ఒక పక్క న్యాయశాస్త్రం అభ్యసిస్తోంది. తల్లి వకీలు, తండ్రి ఇంజనీరు. చిన్న విమానం నడపడంలో శిక్షణ పొందింది కూడా. ఈమె సినిమాలలో నటిస్తేగాని కుటుంబ పోషణ జరగదన్న ప్రసక్తి లేదు. మరి ఎందుకు నటిస్తున్నారంటే, ఈమె జవాబు "ఊసుపోక, తమిళంలో కాస్త సెక్సీగా హీరోయిన్ కనిపిస్తే చాలు - తిర్తారు. తెలుగులో అలా కాదు ఏడు తెలుగు చిత్రాల్లో నటించాను. ఇక్కడ కాస్త సెక్సీగా కనిపించాలి. లేకపోతే తెలుగు ప్రేక్షకులు ఆదరించరని నిర్మాతల అభిప్రాయం. కొద్దిగా అలా కనిపిస్తే పోయిందేముందని నేనూ సిద్ధపడ్డాను. నాకు తెలుగు భాష దాదాపు వచ్చేసింది. ఇటీవల ఒక నిర్మాత "మీనాక్షి పేరును ఒకామె ఆమనిగా మార్చుకుంది, శివరంజని ఊహగా మార్చుకొంది. కస్తూరి అనే పేరు తెలుగువారికి కాస్త దూరంగా ఉంది అంచేత మీరు కూడా పేరును మార్చుకోండి" అన్నారు. ఆశ్చర్యపోయాను. 'అది కాదండి - కస్తూరి తెలుగువారికి కొత్తగా ఎలా అనిపిస్తుంది? నేనింత వరకు ఏడు చిత్రాల్లో ఆ పేరుతోనే నటించాను' అన్నా. ఇంటిపేరు కస్తూరి, ఇల్లు గన్నేరాల వాసన - అని తెలుగులో ఒక సామెత ఉంది కదా - అన్నాను.

అయినప్పటికీ ఆయన వినలేదు. 'ఆమని లాగా ఏదైనా ఆకర్షణీయమైన పేరు పెట్టుకోమని కోరుతున్నా' అన్నాడు. "సరే ... ఆమని అంటే ఏమిటి?" అని అడిగా "వెన్నెల", అన్నాడా నిర్మాత. నాకు పుట్టుక్కున నవ్వొచ్చింది. 'ఏం తెలుగువారండి మీరు? ఆమని అంటే వసంత ఋతువు అని అర్థం వివరించాను. 'అలాగా! నాకు తెలీదమ్మగోండి. మీరు మాత్రం పేరు మార్చుకొంటే బాగుంటుంది' అన్నాడు మళ్లీ. 'ఇంతకాలం తర్వాత పేరు మార్చుకోవ్వాలన్న ఖర్మ నాకేం పట్టింది? తెలుగు పిక్చర్లు లేకపోయినా నాకు పర్వాలేదు. అసలు మీకొక విషయం తెలుసా? కస్తూరి అనేది నా సినిమా పేరు. మా అమ్మ నాన్నా నాకు పెట్టిన అసలు పేరు సన్మతి". అని చెప్పాను. "ఓహో అలాగే అయితే, ఆ కస్తూరి అనేపేరునే ఉంచేసుకోండి," అన్నాడా నిర్మాత చప్పబడి!" అంది కస్తూరి.

ప్రధానికి వ్యతిరేకిని కాను అంటున్న రజనీకాంత్

"పెద్దాయన పూజ్యులు పి.వి. నరసింహా రావుగారు మేధావి. చాణక్యుడు. ఆయన తమిళనాడులో జయలలితతో చేతులు కలిపాడన్న ఒక్క విషయంలోనే నేను విభేదించానే తప్ప, ఆయనకైనా, కాంగ్రెస్‌కైనా నేనసలు విరోధినే కాను. అందుకే కరుణానిధి, మూపనార్ వర్గానికి నేను మద్దతు ఇవ్వాల్సొచ్చింది. ఏప్రిల్ 25 న చంద్రబాబు నాయుడు గారు నాకు ఫోన్ చేసి, హైదరాబాద్‌కు వచ్చి తనకు మద్దతు ఇస్తున్నట్లుగా ప్రచారం సాగించమని విజ్ఞప్తి చేశారు. వీలు పడదని నేను సున్నితంగానే తిరస్కరించాను. కాని, ఏప్రెల్ 26 న కొన్ని తెలుగు దిన పత్రికలలో పార్లమెంట్ ఎన్నికలలో అధికార తెలుగుదేశం పార్టీకే ఓటు వేయవలసిందిగా నా ఫోటో వేసి, నేను విజ్ఞప్తి చేస్తున్నట్లుగా ప్రకటన వేయించడం మా మైత్రిని దుర్వినియోగం చేయడమే కదా? ఎందుకిలా చేయవలసి వచ్చిందో నాకు అర్థం కాదు. అందుకే ఆ ప్రకటన నేను ఇచ్చినది కాదనీ, ఆ ప్రకటనతో నాకెలాంటి సంబంధం లేదని స్పష్టం చేయడానికే. తెలుగు పాత్రికేయులైన మిమ్మల్నందరినీ ఆహ్వానించాను. దయచేసి మీ పత్రికలలో ఈ విషయాన్ని స్పష్టం చేయండి." అన్నారు రజనీకాంత్ ఏప్రిల్ 26న.

రామకృష్ణ హార్టీకల్చరల్ సినీ స్టూడియోస్ చిత్రం

"ఈ బ్యానర్‌కు ఒక ఇమేజ్‌ను [illegible] తీసుకొచ్చిన నాన్నగారి ఆశీర్వాద బలంతో ఈ చిత్రం తయారవుతుంది. గ్రామం, నగరం రెండూ మిక్స్ అయిన సబ్జెక్టు. ఇందులోని రెండు అన్నదమ్ముల పాత్రలను నేను ధరిస్తున్నాను. ఈ కుటుంబ గాథా చిత్రంలో అన్ని అంశాలు ఉంటాయి," అన్నారు బాలకృష్ణ. నందమూరి రామకృష్ణ నిర్మాణ సారథ్యంలో, మాటలు పరుచూరి సోదరులు; సంగీతం కోటి; ఛాయ నందమూరి హరికృష్ణ; దర్శకత్వం శరత్.

కొరవ 10 పేజీలో

కాలీట్లిస్తానన్నా రాజశేఖర్‌కు ఛాన్సులు రావడంలేదు!

"నా ప్రచారం పని పూర్తయింది. ఇక నన్నెప్పుడు కాలీట్లు ఇమ్మంటారో అడగండి", అని డాక్టర్ రాజశేఖర్ కొందరు నిర్మాతలకు ఫోన్ చేసారట. అందరూ "కొత్త పిక్చర్ స్టార్ట్ చేయడానికి చాలా టైమ్ పట్టొచ్చు," అని చెప్పారు. ఒక్క ఈతరం ఫిలిమ్స్ వారు మాత్రం రాజశేఖర్‌తో ఒక చిత్రం తీయడానికి నిశ్చయించారు. రమ్యకృష్ణ నాయిక. రచన ఎం.వి.ఎస్. హరనాథరావు, సంగీతం వందేమాతరం శ్రీనివాస్. దర్శకత్వం ఎ. మోహనగాంధి.

"శ్రీవారంటే మావారే"

సుమన్, విజయశాంతి ప్రధాన పాత్రధారులు. వై. నాగేశ్వర రావు దర్శకుడు. చిత్రం గురించి ఈయన చెప్తూ, "కమర్షియల్ ఎలిమెంట్స్ ఉన్న మాస్ ఎంటర్‌టైనర్," అన్నారు. ఐతే, ఈయన ఇదివరకటి చిత్రాన్ని ప్రేక్షకులు ఎందుకు ఆదరించలేదో?

సన్‌రైజ్ ప్రొడక్షన్స్

ఎలెక్షన్‌ల హడావిడి అయిపోయింది గనుక ఇక ప్రజల దృష్టి సినిమాల వైపు మళ్ళుతుందని కొందరు నిర్మాతల ఆశ. "సన్‌రైజ్ ప్రొడక్షన్స్" వారు నిర్మించే చిత్రంలో వినోద్ కుమార్, ఆమని, రాధిక, లక్ష్మి ముఖ్య పాత్రధారులు. దర్శకుడు శివనాగేశ్వర రావు.

"అమ్మా! నాన్న కావాలి"

కన్నడంలో "స్వర్గ సంసార" చిత్రం తెలుగులోకి వచ్చేసరికి "అమ్మా! నాన్న కావాలి" అయింది. ఒక్కో రాష్ట్రాన్ని బట్టి టైటిల్ మార్చాలని డైరెక్టర్ సాయిప్రకాశ్ అభిప్రాయం కాబోలు. "మధ్యతరగతి కుటుంబం కథ కన్నడంలో నేను డైరెక్ట్ చేసిన చిత్రం సిల్వర్ జూబ్లీ చేసుకుంది." అన్నారాయన. ఆనంద్, ఊహ, కోట శ్రీనివాసరావు, ఎ.వి.ఎస్., బ్రహ్మానందం, వేలు, శ్రీలక్ష్మి, ఇంతవరకు ఎన్నికైన తారాగణం. మాటలు సాయినాథ్, సంగీతం వందేమాతరం శ్రీనివాస్.

అందరు నిర్మాతలూ అందమైన అబద్ధంతో దాటేస్తున్నారు!

శ్రీ అరోమా ఫిల్మ్ ప్రొడక్షన్స్

"గారాబంగా పెరిగిన ఓ అమాయక యువకుడు సుమన్. అవిద్యావంతుడు. బాగా చదువుకుని పట్నం నుంచి వచ్చిన ఒక హీరోయిన్ బొంబాయి తార పిమ్రాన్. మేనమామ కూతురు సంఘవి. ఈ ముగ్గురి మధ్య కథ ప్రధానం నడుస్తుంది." అన్నారు డైరెక్టర్ శరత్. ఇంకా సత్యనారాయణ, కోట శ్రీనివాసరావు, బాలయ్య, బ్రహ్మానందం, గిరిబాబు, శివాజీ రాజా, శ్రీహరి, గుండు హనుమంత రావు, వై. విజయ, పాత్రధారులు. కథ కె. భాగ్యరాజా, సంగీతం కోటి.

బాష్పాంజలి



మా సంస్థ శ్రేయోభిలాషి, నిష్కల్మష హృదయుడు నెల్లూరు జిల్లా బస్సు ఓనర్ల సంఘ మాజీఅధ్యక్షుడు

కలవకూరు శేషారెడ్డి

(K.V.R. Bros, Nellore)

గారి మరణానికి చింతిస్తూ, వారి ఆత్మకు శాంతిని ప్రసాదించమని భగవంతుని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతిని తెలియ చేస్తున్నాము

కె.ఎస్. రావ్

కరెస్పాండెంట్, నెల్లూరు సెంట్రల్ స్కూల్

జనవాణి

3 పేజీ కొరవ

కలిచేడు త్రాగునీటి సమస్య

కలిచేడులో త్రాగునీటి సమస్య సైదాపురం మండలం కలిచేడు గ్రామంలో త్రాగేందుకు నీరు లేక ప్రజలు పడరాని పాట్లు పడుతున్నారు. స్త్రీలు, పురుషులు, 4 కిలోమీటర్ల దూరం నడచి పారుతున్న మైకా గనుల నుండి కలుషితమైన నీటిని తెచ్చుకొంటున్నారు. మైకా కార్మిక సంస్థ కూడా త్రాగునీటి సరఫరాను క్రమబద్ధీకరించ లేకపోయింది. చెడిపోయినబోర్లను రిపేరు చేసేవాళ్లు లేరు. ఆనం రామనారాయణ రెడ్డి మంత్రిగా వున్నప్పుడు సురక్షిత మంచినీటి పథకాన్ని మంజూరు చేయిస్తే, కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల అది మూల పడిపోయింది. జిల్లా కలెక్టర్ కలిచేడు నీటి సమస్య విషయమై కాసింత శ్రద్ధ చూపించాలని మనవి. లేకుంటే నీటికై కలిచేడులో పోరాటం తప్పేట్లు లేదు.

కలిచేడు ఎస్. మహబూబ్ బాషా

కరువు భత్యం పిల్లి ఎత్తుకెళ్లిందా?

గత జనవరి నుండి ప్రభుత్వ ఉద్యోగులకు రావలసిన కరవు భత్యం గూర్చి పట్టించు కొనే వారే లేరు. ఎన్నికల ముందు ప్రతి దఫా ఈ విషయాన్ని డిమాండుగా పెట్టి సాధించు కొనే వారు వుద్యోగులు. ప్రస్తుతం కేంద్రంలోనూ, ఇటు రాష్ట్రంలోనూ పాలకులు ఎన్నికల్లో చచ్చే దెవరో బతికే దెవరో మనకెందుకులే అనుకొన్నట్టుగా వున్నారు. వుద్యోగులు మాత్రం దివాలా తీసి వుండే ప్రభుత్వాన్ని ఏమని దేబిరిస్తారు. అంతా అయోమయం; ఎవరికి వారే యమునా తీరే. ధరలు విపరీతంగా పెరిగి పోయి ఆర్థిక బాధలు తట్టుకోలేని విధంగా వుంటే, ఈ విషయాన్ని ఏ రాజకీయ నాయకుడికీ చెప్పుకోలేని అసహాయ స్థితిలో వుద్యోగులు వుండడమే ఆశ్చర్యం గొల్పుతున్నది. ఎన్నికల్లో గెలుపు ఓటముల మాట దేవుడెరుగు, అనవాయితీ ప్రకారం ఇచ్చే డి.ఎ. విషయమై రాజకీయ పార్టీ తమ మానిఫెస్టోలో ప్రకటించేవి. ఈ ఎన్నికల్లో ఏ పార్టీ దాని ప్రస్తావనే చేయలేదు.

కల్లూరుపల్లి కాలనీ -బి. అనుపమ

రోజులు మారాయి!

పాత రోజుల్లో ఫలానా ప్రాంతం ఫలానా నాయకుడి సామ్రాజ్యం అనే చెప్పేవారు. పెత్తనం, పెద్దరికాలను బట్టి ఓటేసే వారు జనం. కాని ఆ పరిస్థితులు పోయాయి. ఎవరు తమకు మేలు చేస్తారని భావిస్తున్నారో వారికే ఓటేస్తున్నారు. ఎవరికి ఓటు వేస్తారని అడిగినా సమాధానం చెప్పకుండా గుంభనంగా వుంటున్నారు. కాని తెలివిగా ఓటేస్తున్నారు. ఈ విధానం మంచిదే. రాబోయే రోజుల్లో భారతీయ ఓటరు నాయకుల పట్ల కొరకరాని కొయ్యగా తయారవు తారనేది నిజం. నిజాయితీ, నిబద్ధత లేని నాయకులు అధః పాతాళానికి పోవడమూ ఖాయం. ఇది మంచి మార్పని నా అభిప్రాయం.

గూడూరు -ఆవుల కొండయ్య

తప్పుల తడికల ఓటర్ల లిస్టులు!

పార్లమెంటు ఎన్నికలకు ఉపయోగించిన ఓటరు లిస్టులు ఓటర్లకు చాలా ఇబ్బందులు కలుగ జేసాయి. ఫోటోలు లేక పోయినా ఓట్లు వేయ వచ్చున్నారు. కాని ఎప్పటి నుంచో స్థిరపడిన వారి పేర్లు కూడా లిస్టుల్లో కనపడలేదు. అదే మంటే కంప్యూటర్ తయారు చేసిన లిస్ట్ అతి అద్భుతమైనదని సమాధాన పరచను ప్రయత్నించారు. పబ్లికేషన్ సమయంలో వచ్చి చూసుకో కూడదా అని కొందరు దబాయించారు. ఎందరు ఓటర్లు ఎమ్మార్వో ఆఫీసుకు పోగలరు? ఓటర్ల లిస్టును పరిశీలించు కోగలరు. ఇటీవల పార్లమెంటు ఎన్నికల ముందు కొత్త ఓటర్లను చేర్చుకొనే కార్యక్రమం చేపట్టారు. దానిపై ఎన్నొను రేషన్ నిర్వహించారు. కాని ఓటర్ల లిస్టులో వారి పేర్లు లేవు. ఓటు భారత పౌరుని ప్రాథమిక హక్కు. అధికారులు అవలంభించిన విధానాల వల్ల పలువురు తమ ఓటు హక్కు వినియోగించు కోలేక పోయారు.

నెల్లూరు -టి.వి. నారాయణ

టౌన్ బస్సుల నిషేధం కోసం వుద్యమించాలి

అన్ని టౌన్లలో టౌన్ బస్సులకు రోడ్ల పై నడిచేందుకు లైసెన్సులు జారీ చేస్తే, నెల్లూరు టౌన్‌లో మాత్రం ప్రజల పై నడిపేందుకు లైసెన్సులు ఇస్తున్న ట్లుంది. ఏప్రెల్ 13 తేది బాలాజీ నగర్‌లో ఒక ఇంజనీరింగ్ విద్యార్థిని, 15 తేది కనక మహల్ సెంటర్‌లో ఒక టీచర్‌ను, 18 తేది బోసు బొమ్మ ఒక మెకానిక్‌ను కసి తీరా ఈ బస్సులు యాక్సిడెంట్ చేసాయి. నెలలోనే ఒకరిని కానరాని లోకాలకు, ఇద్దరిని వికలాంగులను చేసి హాస్పటల్‌కు పంపాయి. కాని డ్రైవర్లలో గాని, ప్రైవేట్ బస్సుల యాజమాన్యాల్లో గాని కాసింత పరివర్తన కల్గడం లేదు. యథావిధిగా ఓవర్ లోడులు; ఒక బస్సును మరో బస్సు ఓవర్ టేక్ చేసి పోవడం నిత్య కృత్యమై పోయింది. ఇంకా ఎందరు తమ బిడ్డలు, భర్తల ప్రాణాలు పోగొట్టు కోవాలో తెలియదు లంచాలు మరిగిన పోలీసులు, రవాణా శాఖాధికారులు వీటిపట్ల వుదాసీన వైఖరిని ప్రదర్శిస్తున్నారు. వుద్యమ వీరులైన నెల్లూరు ప్రజలు ఈ విషయంలో గుంటూరు జిల్లాను ఆదర్శంగా తీసుకొని ఒక ప్రజా వుద్యమం చేపట్టాలి. ప్రైవేట్ టౌన్ బస్సుల స్థానే ఆర్టీసీ వచ్చే వరకు ప్రారంభించిన ఈ ఉద్యమాన్ని ఆపకూడదు.

నెల్లూరు -వి. రవికుమార్

సినిమా

9 పేజీ కొరవ

అమాయకుడుగా సుమన్

సుమన్ సరసన ఇంద్రజ నాయిక అన్నారు ఎం.ఎ. గఫూర్. ఈయన నిర్మించే చిత్రానికి తమిళ దర్శకుడు కె. భాగ్యరాజా కథ వ్రాశారు. సుమన్ అమాయకుడుగా నటిస్తున్నట్లు ఈ చిత్ర దర్శకుడు శరత్ తెలిపారు.

ప్రేమ ప్రయాణం

నాలుగు యుగళ గీతాలను మే ఒకటో తేది నుంచి ఊటీ, బెంగుళూరు, మైసూరులలో చిత్రీకరిస్తున్నాం. ప్రేమ ప్రయాణం అంటే ఇదే అన్నారు ముత్యాల సుబ్బయ్య నవ్వుతూ! వినోద్ కుమార్, శ్రీకాంత్, సౌందర్య, రాశి, రజిత, నీలిమ, సత్య నారాయణ, వేలు, ఎ.వి.ఎస్., బ్రహ్మానందం, సూతన్ ప్రసాద్, సర్రా. చలపతి రావు పాత్రధారులు.

హనీమూన్‌కు ఇటలీ వెళ్లొచ్చిన మాధవి

చాలా మందికి ఆశ్చర్యంగానే ఉంటుంది - తెలుగు నటి మాధవికి ఎప్పుడు పెళ్ళి అయ్యిందని. "పెళ్ళయింది, హనీమూన్‌కు ఇటలీ వెళ్ళొచ్చాం. మా వారు ప్రజాపతి శర్మ. ఆయన తల్లి జర్మని దేశస్థురాలు. తండ్రి పంజాబీ. వీరికి అమెరికాలో పెద్ద ఫార్మసూటికల్ కంపెనీ వుంది. అంతకీ, మా వివాహం హఠాత్తుగా జరగ లేదు. మా తల్లిదండ్రులకు ఆయన నచ్చారు. ఆయన అమెరికాకు తిరిగి వెళ్లేలోగా తన వివాహం జరిపితే మంచి దన్నారు. సరే అన్నాం. ఎక్కువ మందికి ఈ విషయం తెలియ జేయడానికి అవకాశం లేకపోయింది. నేను మా వారితో అమెరికా వెళ్లేలోగా తిరుపతికి వెళ్లి వెంకటేశ్వర స్వామిని దర్శించు కోవాలి" అంది మాధవి.

కోదండరామిరెడ్డి "ప్రియరాగాలు"

మేలో షూటింగ్ మొదలవు తుంది అన్నారు - ఎ. కోదండ రామిరెడ్డి గారు; తాను దర్శకత్వం వహించే చిత్రానికి "ప్రియరాగాలు" వెంకటేష్ సరసన సౌందర్య, మహేశ్వరి నాయికలు.

ఇల్లు మారిన రోజా

ఇంత కాలం వాణీ మహల్ దగ్గర ఫ్లాట్‌లో ఉంటూ వచ్చాను కదా? ఆ ఇల్లు ముచ్చటగా బాగానే ఉండేది కాని, నన్ను చూడడానికి వచ్చే అభిమానులకు చోటు చాలడం లేదేమో అని ఎప్పట్నుంచో అనుకుంటూ వుండేదాన్ని; ఇటీవల నీలకంఠ మెహతా వీధిలో ఒక బంగళా దొరికింది. ఇది అభిమానులకు నేను కనిపించ డానికి అనువుగా ఉంటుంది. విక్రయించే ఉద్దేశ్యం లేదు కానీ, అద్దెకిస్తాం - అన్నారా బంగళా ఓనర్. సరే అన్నాం' అంది రోజా. ఆ బంగళా అద్దె ఎంతో తెలుసా? నెలకు 30 వేల రూపాయలు!

ఓంకారంగా మారిన ఓం

డాక్టర్ రాజశేఖర్‌కు అప్పుడున్న ఒకే ఒక చిత్రం ఓం; విడుదలకు ముందు హఠాత్తుగా దాని పేరు ఓంకారం గా మార్చేశారు. ఎలక్షన్ వేడి అందుకుంటూన్న సమయంలో మే నెలలో విడుదల చేయించాలని నిర్మాత కె.వి.వి. సత్య నారాయణను ఒప్పించారు రాజశేఖర్. ఇంకా కె.వి. సోమయాజులు, సత్య ప్రకాష్, సుబ్బరాయ శర్మ, జగదీశ్, మహర్షి, కె.వి. ప్రభాకర రావు, రాధా ప్రశాంతి, రాజేశ్వరి పాత్రధారులు. సంగీతం: ఉపేంద్ర. దర్శకత్వం: ఉపేంద్ర.

కీరవాణి హీరోగా

సంగీత దర్శకుడుగా ప్రేక్షకులకు చిరపరిచితుడైన కీరవాణి నాయకుడుగా ఒక చిత్రం తీయాలని ఉంది దాసరి నారాయణ రావుకి.

విజయ శాంతి ప్రచారం

"రాజకీయాలకు - నేను చాలా దూరమనుకోండి. కాని, నిస్వార్థంగా ప్రజాసేవ చేసే వారి తరఫున ప్రచారం చేయడంలో ఎంతో తృప్తి ఉంది." అంది విజయశాంతి. ఒంగోలులో కాంగ్రెస్ అభ్యర్థిని మాగుంట పార్వతమ్మ తరఫున ప్రచారం చేయడానికి విజయశాంతి దుత్తలూరు, కలిగిరి, మర్రిపాడు ప్రాంతాలలో పర్యటించింది. "నిప్పులు చెరిగే ఎండను సైతం లెక్క చేయక ఎంతమంది జనం వచ్చారు! వాళ్లు సినిమా నటి విజయశాంతిని చూడడానికి రాలేదు... ప్రజాక్షేమం కోసం సొంత డబ్బును వెచ్చించే దానకర్ణుడు, మంచినీటి దాత సుబ్బరామిరెడ్డి గారి భార్య అత్యధిక మెజారిటీతో గెలుపొందాలని ప్రచారం సాగించిన విజయ శాంతిని చూడడానికి వచ్చారు. పార్వతమ్మ గెలువక తప్పదని వాళ్ళు హామీ ఇచ్చారు. పరిపూర్ణానందంతో తిరిగొచ్చాను." అందామె.



శ్రీ మల్లిఖార్జున స్వామి
కామాక్షితాయి దేవస్థానము
జన్నవాడ క్షేత్రము :: బుచ్చిరెడ్డిపాళెం మండలం :: నెల్లూరు జిల్లా

బ్రహ్మోత్సవ ఆహ్వానము

8.5.96 తేది నుండి 18.5.96 తేది వరకు

10.5.96 తేది	శుక్రవారం	శేషవాహనం
11.5.96 తేది	శనివారం	పురుషామృగం
12.5.96 తేది	ఆదివారం	సింహ వాహనం
13.5.96 తేది	సోమవారం	హంస వాహనం
14.5.96 తేది	మంగళవారం	రావణ సేవ
15.5.96 తేది	బుధవారం	వెండి నంది సేవ
16.5.96 తేది	గురువారం	రథోత్సవము
17.5.96 తేది	శుక్రవారం	కళ్యాణోత్సవము ఉదయం 10 గం.లకు తెప్పోత్సవము సాయంత్రం
18.5.96 తేది	శనివారం	ఏకాంత సేవ

సాంస్కృతిక నాటకములు మరియు హరికథా కాలక్షేపములు కలవు

భక్తులెల్లరు పై కార్యక్రమములలో పాల్గొని శ్రీవార్లను దర్శించి, తీర్థప్రసాదములు స్వీకరించి తరించ ప్రార్థన. బ్రహ్మోత్సవములందు శ్రీవార్ల ప్రసాదములు విక్రయించబడును.

కె. పాపయ్య
సహాయ కమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి

PHILIPS

ఫిలిప్స్



కలర్, B/W టి.వి.లు
రేడియోలు, స్టీరియోలు, షేవర్లు,
వ్యాక్యూమ్ క్లీనర్‌లు, మిక్సీలు,
ఐరన్‌లు, కుక్కర్‌లు

ఆథరైజ్డ్ డీలర్లు ఫోన్: 23446

S.S. పాయింట్

రమాకాంత్ బాడ్జి ఎదురుగా, ట్రంకురోడ్డు, నెల్లూరు

Let's make things better

నెల్లూరు సంగతులు

4 పేజీ తరువాత

ధర్మకిరణం వ్యతిరేకంగా తెలుగుదేశం కౌన్సిలర్లు తయారు చేసిన ఫిర్యాదు పత్రంలో మాగుంట వర్గం కాంగ్రెస్ కౌన్సిలర్లు సంతకాలు చేయడం లేదమని మీరు వాదిస్తే – వేసుమి!

అజెండా విషయాల్లోకి వెళ్లే ముందు మళ్లీ సిపిఎం సభ్యులు విజయమహల్ బాక్స్‌టైప్ బ్రిడ్జి పనుల విషయమై అడిగారు. ఇప్పటి వరకు 27 సార్లు ఈ అంశంపై సమావేశాలు ఏర్పాటు చేసి, రద్దు చేసి ఏం సాధించారని ప్రశ్నించారు. 10 తేది ఈ విషయమై మరొక సమావేశం ఏర్పాటు చేస్తానని ఛైర్మన్ హామీ ఇచ్చారు. సంతపేటలోని మార్కెట్టులో ముందు చేపలు, మాంసం అమ్ముతూ మధ్యలో కూరగాయలు విక్రయిస్తున్నందు వల్ల శాకాహారులు మార్కెట్టులోకి పోవాలంటే ఇబ్బందులు పడాల్సి వస్తున్నదని 41 వార్డు సభ్యుడు కప్పిర శ్రీనివాసులు కౌన్సిల్ దృష్టికి తీసుకొచ్చారు. మార్కెట్టు ప్లాన్ ననుసరించి షాపులు ఏర్పాటు చేయాలని; కమీషనర్, ఇంజనీర్, టి.పి.ఓ.లు స్వయంగా మార్కెట్టును సందర్శించాలని కోరారు ఛైర్మన్. ఈ దశలో ఎక్కడో ఆలోచిస్తుండిన అధికారుల వైపు కోపంగా చూస్తూ 'చవితి రోజు చంద్రుడ్ని చూశా' దానికి మీ నిర్లక్ష్యంతో నేను నిందలు భరించాల్సి వస్తుందని ఛైర్మన్ మండి పడ్డారు. ఒక సభ్యుడు అడిగిన ప్రశ్నకు కూర్చొని తాపీగా సమాధానం చెబుతుండిన టి.పి.ఓ. 'స్టాండ్ అప్' – ఇదేనా మాట్లాడే పద్ధతి తీరంటూ వివేకానంద రెడ్డి గద్దించారు. బోడి గాడి తోటలోని శ్మశాన వాటికలో చిన్న ట్యాంకు కట్టి కొళాయిలు ఏర్పాటు చేస్తే కర్మక్రియలు ఇబ్బందులు పడకుండా చేసుకొంటారని 2 వార్డు సభ్యుడు రంతుల్లా సూచించారు. 24 వార్డు సభ్యుడు కె.వి. రాఘవ రెడ్డి ముఖ్యమంత్రికి సమర్పించిన వినతి పత్రం వల్ల కోటి 25 లక్షల రూపాయల పనులు నిలిచి పోయాయన్న విషయమై ఆసక్తి కరమైన చర్చ జరిగింది. తాను మునిసిపాలిటీ చేపట్టి ప్రతి పనిని క్రమదానం ద్వారా చేయిస్తే బాగుంటుందని సూచించాను తప్ప, అవినీతి విషయమై ఎక్కడా ప్రస్తావించ లేదని రాఘవ రెడ్డి వివరణ ఇచ్చారు. విస్మత్ కోత, చీకటి పడడంతో అజెండాలోని మొత్తం అంశాలు చర్చించ కుండానే మరోసారి మునిసిపల్ సమావేశం వాయిదా పడింది.

నెల్లూరు సబ్‌జడ్జ్ వారి కోర్టులో

1995వ సం. నెం.13రు వారంటు దరఖాస్తు, 1989వ సం. నెం.257రు అసలు దావా

ఆంధ్రా బ్యాంకు ... పిటీషనరు

వీరాబత్తిన లక్ష్మి ... రెస్పాండెంటు

రెస్పాండెంటు బాబాకు యీ దావా బాకీకి ఆనుమానమున్న నెల్లూరు మూలపేట 20వ వార్డు మల్లికార్జున స్వామి వారి వీధిలోని తూర్పు రోడ్డు, దక్షిణము పుణ్యకోటి బత్తుడి యిల్లు, పడమర వీరాబత్తిన ఆదెమ్మ స్థలము, ఉత్తరము సదరు ఆదెమ్మ స్థలమునకు యీ స్థలమునకు ఫుమ్మడివారి కొంత వరకు ఫుమ్మడి బావి కొంత వరకు యీ హద్దులోని 20 అంకణములు లేక 133.780 చదరపు మీటర్ల స్థలము ఫుమ్మడి బావిలోని సగభాగము హక్కు రు.3.6.96వ తేదీ పైకోర్టు వారి వేలన ఉదయము 10.30 గంటల నుండి వేలము వేయబడును. దర్జీదారు విలువ రు.25,000/-. ఆపేనా విలువ రు.2,00,000/-.

యం.ఎ. శేషారెడ్డి, వారి ప్లీడరు

అధికారులు కుంభకర్ణ నిద్రను వీడారు!

మూడు నెలల వ్యవధిలో 7 గురు పౌరుల ప్రాణాలు ప్రైవేట్ టౌన్ బస్సుల పాశవిక చక్రాల క్రింద పడి నలిగి అనంత వాయువుల్లో కలిసి పోయిన తరువాత, ఎట్టకేలకైనా జిల్లా అధికారులు స్పందించారు. వరుసగా ప్రజల ఆగ్రహానికి మూడు బస్సులు ఆహుతి కావడంతో ఇదెక్కడ శాంతి భద్రతల సమస్యగా రూపుదాలుస్తుందోనని భయపడి తమ కుంభకర్ణ నిద్రను చాలించి మేల్కొన్నారు. ఇక నుండి ప్రైవేట్ బస్సులు యాక్సిడెంట్ చేస్తే బస్సు డ్రైవరు డ్రైవింగ్ లైసెన్సు, రూట్ పర్మిట్లు సస్పెండ్ చేస్తానని జిల్లా కలెక్టర్ డాక్టర్ సాంబశివ రావు ప్రకటించారు. 5 తేది కలెక్టరేట్‌లో ఒక సమావేశం నిర్వహించారాయన. ప్రైవేట్ బస్సుల డ్రైవర్లకు డ్రైవింగ్‌లో ప్రావీణ్యత పెంచేందుకు ఆర్టీసీ శిక్షణ కేంద్రంలో శిక్షణ ఇప్పించాలన్నారు. ఈ శిక్షణ అయ్యే ఖర్చులు బస్సుల యజమానులే భరించాలని ఖచ్చితంగా చెప్పారు. ఆర్టీసీ మాదిరి వైద్య పరీక్షలు ప్రైవేట్ డ్రైవర్లకూ చేయించాలన్నారు. ప్రతి బస్సు యజమానీ తన వద్ద పనిచేసే డ్రైవర్ పేరును ఆర్టీఓ కార్యాలయంలో రిజిష్టర్ చేయించాలి. డ్రైవర్ల చేత మూడు, నాలుగు రోజులు వరుసగా డ్యూటీ చేయించక ఆర్టీసీలో మాదిరిగా రోజు మార్చి రోజు పనికి హాజరయ్యేటట్లు చూడాలి. ప్రతి రోజు డ్యూటీ డ్రైవర్ల పేర్లు ఆర్టీఓ రిజిష్టర్‌లో పొందు పరచాలి, అని ఆదేశించారు.

ప్రమాదానికి కారకుడైన డ్రైవరు లైసెన్సును 24 గంటల్లోగా సస్పెండ్ చేస్తామని, సస్పెండ్ చేసిన వారిని మరెవ్వరూ ఉద్యోగంలో చేర్చుకోరాదని సలహా ఇచ్చారు కలెక్టర్. బస్సుల స్పీడును పైడు40 కిలోమీటర్ల పరిమితి విధించాలని ఆర్టీఓను కోరారు. ఒక బస్సు మరో బస్సును ఓవర్ టేక్ చేస్తే అప్పటి కప్పుడు కేసు నమోదు చేస్తారు. ప్రైవేట్ బస్సులకు మంచి చెడ్డలు నేర్పించను వెనువెంటనే ఎనిమిది ఆర్టీసీ బస్సులను ప్రవేశ పెడతారు. ఈ బస్సుల వెనుక ప్రైవేట్ బస్సులు తిరుగుతూ పద్ధతులు నేర్చుకోవాలి. పోలీసు, రవాణా శాఖాధికారులు కలెక్టర్ సూచనలు అమలు పరిస్తే అంతకన్నా ఆనందం మరేముంది? టౌన్ బస్సుల రక్త దాహానికి ఈ నిబంధనలు అడ్డుకట్టగా నిలిస్తే ప్రజలు కాసింత ధైర్యంగానైనా రోడ్లపై తిరుగ గలుగుతారు.

మాసం, మాసం సాహితీ సమావేశం!

నెల్లూరులో కొత్తగా ఏర్పాటు చేసిన సింహపురి సాహిత్య, సాంస్కృతిక అకాడమీ ప్రతి నెల సాహితీ సమావేశాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. అందులో భాగంగా తొలి సమావేశం 12 తేది సాయంత్రం 4 గంటల నుండి జిల్లా మహిళా గ్రంథాలయంలో జరుగుతుంది. ఆ రోజు పురాణ సాహిత్యాల గొప్పతనం గూర్చి డాక్టర్ అమృతవాక్కుల శివకుమార్ వివరిస్తారు. హిప్నాటిస్ట్ పి.వి.ఎస్. రావు పునర్వ్యవస్థిస్తారు. ఉత్తమ సాహిత్య విలువలున్న ఏ పుస్తకంపైనైనా సభికులు సంక్షిప్తంగా మాట్లాడవచ్చు. సాహిత్య, సంగీత, నాట్య, చిత్రలేఖన వంటి రంగాల్లో అభిరుచి గలవారు అకాడమీలో చేరవచ్చని సంస్థ వ్యవస్థాపకులు పాయసం సుబ్రహ్మణ్యం, పెరుగు రామకృష్ణ తెలియ జేస్తున్నారు.

వివేకానంద రెడ్డిపై కౌన్సిలర్ల ధ్వజం!

మార్కెటింగ్ మంత్రి రమేష్ రెడ్డిపై మునిసిపల్ ఛైర్మన్ ఆనం వివేకానంద రెడ్డి ఆధారాలు లేని ఆరోపణలు చేస్తున్నారని, వాటిని రుజువు చేస్తే తాము రాజీనామా చేస్తామని 6 తేది విలేకరుల సమావేశంలో మంత్రి వర్గీయులైన కౌన్సిలర్లు చాలెంజ్ చేశారు. వివేకానందరెడ్డి గతాన్ని మర్చిపోయారని, ఆయన గెలుపుకు తామే కారకులమని వివరించారు. వివేకానంద రెడ్డి పాత పద్ధతులు మార్చుకోకుండా పాతరోజుల్లాగా రచ్చబండపై కూర్చొని రాజకీయాలు నడపాలని చూస్తున్నారని అవి చెల్లవన్నారు. విలేకరుల సమావేశంలో మునిసిపల్ వైస్ ఛైర్మన్ దశరథ రామయ్య, కౌన్సిలర్లు కూరపాటి ఈశ్వర రెడ్డి, నవమణి, బండి సునీత, బుజ్జయ్య, దాసు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తు చేసుకోండి

ఐసిడిఎస్ ప్రాజెక్టులో భాగమైన అంగన్‌వాడీ కార్యకర్తల పోస్టులకు దరఖాస్తులు కోరుతున్నారు. నెల్లూరు టౌన్‌లోని వెంకటరెడ్డి నగర్, జాకీర్ [illegible] గర్, వెంకటేశ్వర పురం, వేణుగోపాల స్వామి దేవాలయం ప్రాంతాల్లో పనిచేసేందుకు ఆ ప్రాంతాల్లో నివసించే అభ్యర్థినులు ఈ పోస్టులకు అర్హులు. 10 తరగతి పాసై 21 నుండి 40 సంవత్సరాల మధ్య వయస్సు గల స్త్రీలు తనకు దరఖాస్తు చేయమని ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ డి. వెంకట లక్ష్మి కోరుతున్నారు.

మహిళలకు ఉచిత శిక్షణ

నెల్లూరు కొండాయ పాళెం గేటు వద్ద వున్న భారతి మహిళా మండలి మహిళల స్వయం ఉపాధి కోసం శిక్షణ ఇస్తున్నది. డ్రెస్ మేకింగ్, పెయింటింగ్, అల్లికల్లో మహిళలకు ఉచిత శిక్షణ ఇవ్వడంతో పాటు 10 నుంచి 15 కిలో మీటర్ల లోపు మహిళలు ఈ కార్యక్రమానికి హాజరయ్యేందుకు బస్సు ఛార్జీల నిమిత్తం ఉపకార వేతనం కూడా ఇస్తారట. పూర్తి వివరాలను అడిగెల రాజేశ్వరమ్మ, భారతి మహిళా మండలి, కొండాయ పాళెం గేటు, నెల్లూరు చిరునామాకు వ్రాసి తెలుసు కోవచ్చు.

నెల్లూరు

5వ పేజీ తరువాత

శ్రీనివాసులు రెడ్డి హైదరాబాదులో విన్నించడానికి ఏ అందమైన కథలల్లుతున్నారో వారినే అడిగి చెప్తాం.

లక్ష్మీపార్వతి తెలుగుదేశం అభ్యర్థి శ్రీ సునీల్ కుమార్‌ది దయనీయమైన స్థితి. ఆమె సభలకు తండోపతండాలుగా తరలి వచ్చిన జనాన్ని చూసి ఎమ్పీ అయిపోయినట్లే తన్మయుడై పోయారు పాపమా యువకుడు. సినీ నటుడు రాజశేఖర్ అయితే సునీల్‌ను ఎమ్పీ అని సంబోధించాడు కూడా. కానీ పెట్టెలు విప్పి చూస్తే డిపాజిట్ కూడా దక్కని అవమానం ఎదురైంది.

నిజానికి సునీల్‌కు వచ్చిన నష్టమేది లేదు. ఆయన మునిసిపల్ ఛైర్మన్ పదవి భద్రంగానే వుంది; కాని, లక్ష్మీపార్వతిని నమ్ముకొని, ఆమెదే భవిష్యత్ అని భావించి చంద్రబాబును దూరం చేసుకున్న నల్లపరెడ్డి ప్రసన్న కుమార రెడ్డిని చూసి అయ్యో పాపం అనాల్సిందే! ఇప్పుడి ఆమె పార్టీ వుంటుందో పోతుందో తెలియదు; వున్నా ఒకటే, లేకున్నా ఒకటే! చంద్రబాబు తనసిక దగ్గరకు రానివ్వరు; కాంగ్రెస్‌లో అసలే ప్రవేశం లేదు. రేపన్నది లేని అయోమయంలో, భవిష్యత్ అంధకార బంధురమై బాధిస్తుంటే ప్రసన్న పడే మానసిక వేదన – జాలి పడతగింది; రాజకీయాల్లో గెల్చే గుర్రం ఏదో స్వర్గీయ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి సరిగ్గా అంచనా కట్టేవారు; తండ్రి విద్య కొడుకుకి అబ్బలేదు.

** **

బిజెపికి కేవలం 83,583 ఓట్లు వచ్చాయి. డిపాజిట్ గల్లంతు కావడమే కాదు. 1991లో వచ్చినన్ని ఓట్లు కూడా తెచ్చుకోలేక పోయారు. వారి పోటీ కేవలం పోటీ కోసమేనన్న సంగతి తెలిసిందే కాబట్టి, చింత లేదు.

** **

కాంగ్రెస్ అభ్యర్థినిగా గెల్చిన శ్రీమతి లక్ష్మి అదృష్టవంతురాలు. ఆమెకు పదవీయోగం ప్రాప్తిస్తే పుండుకొట్టి ఆకారు క్రాంలో దక్కినట్లు వచ్చింది; రాష్ట్రంలో పదవిలో కాంగ్రెస్ లోక్‌సభకు నెల్లూరులో విజయం సిద్ధించింది.

ఈ అవకాశాన్ని ఆమె సద్వినియోగం చేసుకుంటుందనే ఆశించాలి. శ్రీమతి లక్ష్మి విద్యావంతురాలు. విద్యతోపాటు, ఉన్నతోద్యోగాలు కలిగిన కుటుంబంలో మెలుగుతున్న వారామె. అందువల్ల పార్లమెంటులో కాని, బయటకాని ప్రభుత్వపరంగా నియోజక వర్గ అభివృద్ధికి పునరుధించే పదవులు, కార్యక్రమాలు సాధించుకు రావడం ఆమెకు వీలౌతుంది. రాజకీయాలకు కొత్త అయినా – సూచించగల దక్షత నెరపగల వారు చాలా మంది వున్నారు ఆమె వెంట; అది సద్వినియోగం కావాలని, తనను గెల్పించిన ప్రజలకుపయోగపడే రీతిలో ఆమె వ్యవహరించ గలదని ఆశిద్దాం!

శ్రీమతి లక్ష్మికి మా అభినందనలు.

జమీన్‌రైతు
సంవత్సర చందా రూ. 100/-
అర్థ సం చందా రూ. 50/-
విడిప్రతి రూ. 2/-

ప్రకటన

కార్మిక సంక్షేమ నిధి చట్టము క్రింద 1994-95 సంవత్సరములో 7వ మరియు 10వ తరగతి పాసయిన విద్యార్థులకు 7వ తరగతిలో 33 మందికి మరియు 10వ తరగతిలో 42 మందికి వెల్‌ఫేర్ కమీషనరు ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు వారిచే స్కాలర్ షిప్పు మంజూరు చేయబడి నది. లబ్ధి పొందిన వారి వివరములు సంబంధిత యాజమాన్యమునకు తెలియ చేయబడియున్నది. అట్టివారు నెల్లూరు 16/1233, గాంధీనగర్, రైలు కట్ట రోడ్‌లో యున్న లేబరు ఆఫీసు నందు సహాయ కార్మిక కమీషనరు వారి నుండి చెక్కును పొంద వలసినదిగా కార్మికులకు తెలియ జేయడమైనది.

సహాయ కార్మిక కమీషనరు
నెల్లూరు

నాణ్యతకు సాటి లేదు - రుచికి పోలికే వుండదు
కమ్మటి సుగంధ ద్రవ్యాల సువాసనలతో
ఘుమఘుమలాడే
నిర్మల డీలక్స్ వక్కపొడి
సరకు ఉన్నంత వరకు పాత ధరలకే యివ్వబడును
డీలక్స్ వక్కపొడి ఇప్పుడు 20 పైసల ప్యాకెట్‌లో లభిస్తుంది

శ్రీ నేతాజీ పైలట్ హైస్కూల్
(బైపాస్ రోడ్డు) రామమూర్తి నగర్, నెల్లూరు
గమనిక:- L.K.G. నుండి 10వ తరగతి వరకు (EM & TM) అడ్మిషన్లకు క్రింది తేదీలలో ప్రవేశ పరీక్షలు జరుగును.
✣12.5.96 ✣19.5.96 ✣26.5.96 ✣2.6.96 ✣9.6.96

'ప్రజల మనిషి' కి పట్టాభిషేకం –

ప్రజల మేలుకు మహదవకాశం!

ప్రజల మనిషి
ప్రజా శ్రేయోభిలాషి
పదిమందికి మంచి చేయడం
పరమావధిగా భావించే మా హితైషి



తిక్కవరపు సుబ్బరామరెడ్డిగారు

విశాఖపట్నం పార్లమెంటరీ నియోజకవర్గం నుండి
కాంగ్రెస్ అభ్యర్థిగా అఖండ విజయం సాధించిన
సందర్భంలో మా హార్దిక శుభాభినందనలు
తెలియజేస్తున్నాము.

బి. మోహన్‌రెడ్డి
ఆర్కిటెక్ట్ & ఇంజనీరింగ్ కన్సల్టెంట్
మరియు కుటుంబ సభ్యులు
మద్రాసు

Edited, Printed and Published by N. Dolendra Prasad at Zaminryot Press. Offset Printing at Nav... Pape Products (India) Limited, Nellore